


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మహబూబ్‌నగర్

epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital




Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-6-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 122 పేజీలు: 10+4 వెల: 6.50



# All India Open Category Top 1000 Ranks

AIR 116 MANOHAR, HT.NO. 255010165
AIR 118 T A CHAKRAVARTHY, HT. NO. 255006185

JEE ADVANCED 2025 CELEBRATIONS @ SUCCESS MEET



AIR 127 RAJIV ADITHYA SAI G, HT. NO. 256158180
AIR 131 RUTHVIK MANI SAI, HT.NO. 256146447
AIR 132 POORNA SAI, HT. NO. 255012067
AIR 133 MADHU KIRAN, HT. NO. 256040256
AIR 134 AYUSH SINGHAL, HT.NO. 257027115
AIR 136 PRANAV TEJ, HT. NO. 256136165
AIR 156 NIKESH B, HT. NO. 251050161
AIR 160 AADITYA PATIL, HT.NO. 251110809
AIR 163 SUDARSHAN K R, HT. NO. 251050351
AIR 165 A AJAY TRIPATHI, HT. NO. 251110422
AIR 183 BHUPATHI NITHIN A, HT.NO. 256004172
AIR 189 SAI BHARGAV, HT.NO. 256155059
AIR 191 G SASANKA MOULI, HT. NO. 256145428
AIR 193 KRISHNA H, HT. NO. 256055245

AIR 201 K RAMGOPAL SRIKAR, HT.NO. 251044140
AIR 203 GOPALA KRISHNA, HT. NO. 256135208
AIR 205 DIVYANSH AGRAWAL, HT. NO. 251047151
AIR 211 JASWANTH REDDY, HT. NO. 256058057
AIR 215 RATAN S BHAGAVATI, HT. NO. 251051176
AIR 218 ANISHA DASH, HT. NO. 251044083
AIR 219 MOKSH CHINTAN B, HT. NO. 251023251
AIR 230 ADARSH KUMAR S, HT. NO. 256169372
AIR 232 NAGA DHARANEESH REDDY HT. NO.256165255

AIR 238 SIVA SAI HARSHA, HT. NO. 256139168
AIR 247 B V SIDDHARTHA, HT. NO. 256169222
AIR 249 DIVYANSH AGARWAL, HT. NO. 252068293
AIR 255 SAI SUMEDH M, HT. NO. 251052126
AIR 266 ANSHUL BANSAL, HT. NO. 257016495
AIR 270 PRATHAM ARORA, HT. NO. 257026299
AIR 278 SATHWIK, HT. NO. 255006335
AIR 279 A SUBRAMANYAM, HT. NO. 255013068
AIR 280 SNEHIL JHA, HT. NO. 257022011

AIR 306 YOGGEISH REDDI, HT. NO. 256137127
AIR 308 TEJA YESWANTH, HT. NO. 256060161
AIR 309 SASWAT SAIPRASAD K, HT. NO.251056044
AIR 313 KUSH AGGARWAL, HT. NO. 257021047
AIR 315 S MAHIDHAR REDDY, HT. NO. 256152067
AIR 318 PRANEETH REDDY, HT. NO. 256140105
AIR 320 G VENKATA TEJESH, HT. NO. 256150027
AIR 322 SUDARSHAN R P, HT. NO. 256100034
AIR 324 P RAVISANKAR, HT. NO. 251049210

AIR 329 TAMINZHINIAN S, HT. NO. 256099067
AIR 330 T SEWANG N, HT. NO. 251043088
AIR 332 POORVAJ, HT. NO. 256039078
AIR 341 SHRAYOM BANIK, HT. NO. 251111060
AIR 345 MANIDEEP D, HT. NO. 256051188
AIR 357 SAKET, HT. NO. 256169139
AIR 367 SAI MAHANTH P, HT. NO. 256145139
AIR 369 M PARTHASARATHY, HT. NO.251059031
AIR 376 PUSHTI MITTAL, HT. NO. 257022039

AIR 384 RITESH, HT. NO.256148344
AIR 387 GOUTHAM, HT. NO. 256167417
AIR 389 NISHKA KANSAL, HT. NO. 251046059
AIR 399 KOTHA SHISHIR, HT. NO. 256137076
AIR 400 SR KRISHNA, HT. NO. 256061301
AIR 410 PRANEEL RAPOLU, HT. NO. 256147143
AIR 415 ROCHAN REDDY, HT. NO.256145365
AIR 419 KARTHEEK, HT. NO. 255013003
AIR 420 SUHAS KASHYAP, HT. NO. 251115198

AIR 422 AARYAN, HT. NO. 256131146
AIR 442 VENKATA ARAVIND K, HT. NO. 255011114
AIR 450 PRITHISH JIGNESH P, HT. NO. 251110622
AIR 464 SHREYAS KRISHNAN, HT. NO. 251053141
AIR 467 ADWAIT SHIVA, HT. NO. 256166287
AIR 470 NAVINYA DEVANAND D, HT. NO. 251002020
AIR 477 ARCHISMAN NANDY, HT. NO. 255064553
AIR 479 RITHVIK, HT. NO. 256139128
AIR 482 PRATEET NARAYAN R, HT. NO. 257017152

AIR 501 PALEM KAVISH, HT. NO. 256165056
AIR 504 SHOUNAK DAS, HT. NO. 251050404
AIR 509 KAVIN PARTHIBAN, HT. NO.251050342
AIR 513 SAI RAGHAVA K, HT. NO. 256136101
AIR 514 SATHWIK, HT. NO. 256162304
AIR 521 SIDDHARTH D, HT. NO. 251060027
AIR 535 NITHIN REDDY, HT. NO. 256167428
AIR 544 AJAY REDDY, HT. NO. 256170418
AIR 546 ADITYA TAGGAR, HT. NO.257017069

AIR 551 DASARI MAHITH, HT. NO. 255005108
AIR 557 GOWTHAM VIJAY K, HT. NO. 255006261
AIR 573 ADITYA ANANT, HT. NO. 252018273
AIR 575 SAKETH VEMPATI, HT. NO. 251113160
AIR 582 JATHIN REDDY P, HT. NO. 251054061
AIR 589 KRISHIV MISHRA, HT. NO. 252010138
AIR 598 DURGA SUHAS, HT. NO. 256057230
AIR 617 ESWAR TANUJ, HT. NO. 255005261
AIR 618 SASHANK M, HT. NO. 256050149

AIR 629 HASINI, HT. NO. 256165511
AIR 635 SRI HARSHA V, HT. NO. 255013046
AIR 638 S SHASHIDHARA, HT. NO. 256168152
AIR 644 SAI KRISHNA, HT. NO. 256053013
AIR 648 H CHANDRA, HT. NO. 256051573
AIR 660 CHARAN TEJA, HT. NO. 256160240
AIR 672 T VENKATA VISHNU S, HT. NO. 255007486
AIR 673 ASISH REDDY, HT. NO. 256129042
AIR 674 PRADISH GANDHI S, HT. NO. 256096421

AIR 683 MANAN SHARMA, HT. NO. 252015106
AIR 689 NOEL DOMINIC B, HT. NO. 251042315
AIR 694 VIVAAN JAIN, HT. NO. 251050430
AIR 698 A V K ARUN BALAJI, HT. NO. 251047225
AIR 700 SAI SAHITHI, HT. NO. 256132131
AIR 710 ABHISHEK VEKARIYA, HT. NO. 251022240
AIR 729 SUMIT RAVINDRA G, HT. NO.251044297
AIR 733 BINDU MADHAVI, HT. NO. 256054172
AIR 736 MUMUKESH P P, HT. NO. 251014058

AIR 737 SAI RITHIK, HT. NO. 256130064
AIR 741 LAKSHYA, HT. NO. 255012068
AIR 745 HARSHITH KUMAR D, HT. NO. 256035018
AIR 748 SHIVAM GARG, HT.NO. 252013199
AIR 756 AKSHIT ARORA, HT. NO. 257026520
AIR 763 CHARAN TEJASWI N, HT. NO. 255007010
AIR 771 P CHARITHARTH, HT. NO. 256167086
AIR 772 PRATHAM ALPESH P, HT. NO. 251042477
AIR 777 YASHVARDHAN H P, HT. NO. 256095686

AIR 779 CIJANTA NAGI REDDY, HT. NO. 251110744
AIR 781 ACHINTYA PANDEY, HT. NO. 255004195
AIR 785 B. MEGHA SHYAM, HT. NO. 256125032
AIR 786 AKSHAT JAIN, HT.NO. 251042308
AIR 788 SRI KARTHIK, HT. NO. 256133102
AIR 789 MITHUL R, HT. NO. 256095485
AIR 791 ABHINAV KSHITIJ, HT. NO. 255055252
AIR 794 LAKSHMI NIVAS, HT. NO. 255003154
AIR 805 T V R LAKSHMI, HT. NO. 256168231

AIR 807 P PRASANTH KARTHIK, HT.NO. 255006480
AIR 809 S BADARINARAYAN, HT. NO. 251053091
AIR 810 SUHAS, HT. NO. 255004148
AIR 816 VAKHIN S, HT. NO. 251055102
AIR 841 TUSHAR DHINGRA, HT. NO. 257020482
AIR 846 MADHU SRUJAN S, HT. NO. 256154045
AIR 850 ABHINAV, HT. NO. 256150122
AIR 856 SHLOK PATEL, HT. NO. 251034013
AIR 860 NARAYANA ABHIRAM, HT. NO. 256157111

AIR 861 PRATYUSH P, HT. NO. 251111271
AIR 866 NAISHAA PRATUL G, HT. NO. 251110643
AIR 888 GHANAPURAM S, HT. NO. 256150178
AIR 889 JEEVAN KUMAR, HT. NO. 256032299
AIR 906 YASVITAW, HT. NO. 256051399
AIR 910 SHISHIR V SHETTY, HT. NO. 251048156
AIR 928 ADIT BANSAL, HT. NO.252006303
AIR 948 ANJANA A, HT. NO. 256058147
AIR 949 ANSH BANSAL, HT. NO. 252100247

AIR 981 SATHVIK N, HT. NO. 251045131
AIR 984 MAHESWARA, HT. NO. 256057356
AIR 989 NAVEEN SAI H, HT. NO. 256052096

...and many more

**JEE ADV. 2025 NARAYANA RANK ANALYSIS IN OPEN CATEGORY**

| < = 10 | < = 50 | < = 100 | < = 1000 |
|---|---|---|---|
| 5 RANKS | 23 RANKS | 43 RANKS | 200 RANKS |

ADMISSIONS ARE IN PROGRESS FOR ALL COURSES 2025-26

IIT-JEE/NEET LONG TERM

First Batch : 05-06-2025
Second Batch : 16-06-2025

TOTAL RANKS IN ALL CAT. 4311

SRAMAYEVA JAYATHE

NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS

Toll Free: 1800 102 3344 #YourDreamsAreOurDreams www.narayanagroup.com

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ : fb.com/vaartha Digital

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-6-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 122 పేజీలు: 10+4 వెల: 6.50



JEE ADVANCED 2025లో
ఆలిండియా ఓపెన్ కేటగిరిలో
1000 లోపు
205 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులవే.

Sri Chaitanya IIT-JEE
LONG-TERM 2026
ADMISSIONS OPEN
క్లాసులు
6 జూన్ 2025 నుండి ప్రారంభం

JEE ADVANCED 2025 RESULTS

Infinity Learn

# శ్రీచైతన్య ప్రోగ్రాములు మరియు విద్యార్థుల నిరంతర సాధనతోనే
# నేటి IIT ర్యాంకుల ప్రభంజనం

JEE ADVANCED 2025లో ఆలిండియా 1st ర్యాంక్ సాధించిన విద్యార్థి
శ్రీచైతన్య హైదరాబాద్ స్కూల్ విద్యార్థే.
ఈ ఫలితాలతో స్కూల్ ఫౌండేషన్‌లో నైనా, ప్రోగ్రామ్స్‌లో నైనా
శ్రీచైతన్యకు పోటీ లేదని మరోసారి రుజువైంది.

ALL INDIA RANK 1



HYDERABAD
Sri Chaitanya Techno School Student

AJAY REDDY V | H.T. No: 256131009 (GEN-EWS)

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 50 లోపు 18 ర్యాంకులు



Rank 3
MAJID HUSAIN | HT NO: 251134112*



Rank 5
UJJWAL KESARI | HT NO: 252016104*



Rank 6
C AKSHAT KUMAR | HT NO: 254065055*



Rank 11
ARNAV NIGAM | HT NO: 251109039

| Rank | Name | HT No |
|---|---|---|
| 16 | DEVDUTTA MAJHI | 255053116* |
| 18 | D G RUTVIK SAI | 256055278 |
| 19 | VANGALA AJAY REDDY | 256131009 |
| 23 | AKSH GOGI | 252071075* |
| 26 | P H SAI SURYA KARTHIK | 256033006 |
| 27 | SARKAR SAMUDRA | 252071105* |
| 30 | OM PRAKASH BEHERA | 252021018* |
| 32 | S SAI RISHANTH REDDY | 256165327 |
| 34 | SAMYAK CHOUDHARY | 252048248* |
| 35 | BHAVESH JAYANTHI | 251043080 |
| 36 | ADVAY MAYANK | 252104113* |
| 37 | KARMANYA GUPTA | 252081477* |
| 42 | MD ANAS | 252046210* |
| 45 | RAMIT GOYAL | 257001113* |

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 100 లోపు 29 ర్యాంకులు

| Rank | Name | HT. No. |
|---|---|---|
| 52 | MAULIK JAIN | 252079407* |
| 54 | GARV | 252056188* |
| 59 | LARISSA | 252079071* |
| 60 | ARYAN BALABADRULA | 256132077 |
| 63 | SAMYAJYOTI BISWAS | 255058456* |
| 64 | AARUSH ANAND | 251006176* |
| 72 | RUSHMITH BANDARI | 256168048 |
| 78 | KORIKANA RASAGNYA | 256057046 |
| 87 | LAKSHYA SHARMA | 252070079* |
| 91 | PRASAD RUCHI | 251113130* |
| 95 | KAVYA AGGARWAL | 252079121* |

ఆలిండియా ఆల్ కేటగిరిలో 10 లోపు 8 ర్యాంకులు

| Rank | Name | HT. No. |
|---|---|---|
| 1 | VANGALA AJAY REDDY | 256131009 # |
| 3 | MAJID HUSAIN | 251134112 * |
| 4 | P H S SURYA KARTHIK | 256033006 ^ |
| 5 | ARYAN BALABADRULA | 256132077 ^ |
| 5 | UJJWAL KESARI | 252016104 * |
| 6 | C AKSHAT KUMAR | 254065055 * |
| 7 | RUSHMITH BANDARI | 256168048 ^ |
| 8 | K RASAGNYA | 256057046 ^ |

ఆలిండియా ఓపెన్ కేటగిరి 100 లోపు 29 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 500 లోపు 113 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 1000 లోపు 205 ర్యాంకులు
ఆలిండియా ఆల్ కేటగిరి 1000 లోపు 745 ర్యాంకులు

4,212+ JEE ADVANCED - 2025 లో వివిధ కేటగిరిల్లో శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

SCAN QR CODE FOR WEBSITE

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | # Gen-EWS | * OBC-NCL | ^DLP

## IIT-JEE & NEET LONG-TERM 2026

FOR NEET ADMISSIONS CONTACT : 040 66 06 06 06

IIT-JEE LONG-TERM మొదటి బ్యాచ్ క్లాసులు ప్రారంభం: 6 జూన్ 2025

FEES CONCESSIONS

| ALL INDIA / STATE RANKS | JEE MAIN-2025 | JEE ADV-2025 | AP EAPCET-2025 | TS EAPCET-2025 |
|---|---|---|---|---|
| <=2500 | 100% | 100% | 80% | 80% |
| <=5000 | 100% | 100% | 60% | 60% |
| <=10000 | 75% | 75% | 30% | 30% |
| <=20000 | 50% | 50% | 20% | 20% |
| SC/ST/PW BEST RANKERS | 60% | 60% | | |

*Best of one is taken into Consideration *పై రాయితీలు పరిమిత కాలం వరకే

HYDERABAD
NARSINGI - 91774 22235, 91777 36808 (BOYS)
MADHAPUR - AKSHARA LT - 89777 14781
KONDAPUR - GIRLS - 91770 46533, 91000 91871

VIJAYAWADA
GUDAVALLI - RAMAN BHAVAN-01: 97040 65666 9701911666
GAYATHRI CAMPUS DAYS: 96763 98777, 91775 50944

VISAKHAPATNAM
ASILMETTA - RAMAN BHAVAN-2: 91772 06961, 91776 39378
PEDDIPALEM - RAMAN BHAVAN BOYS RESIDENTIAL: 97058 30168, 91775 32995
BOYAPALEM - RAMAN BHAVAN GIRLS RESIDENTIAL: 94940 12024, 91772 01369

Know Your Place Among Crores of Students
Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...
India's largest scholarship amount
Get UPTO 100% SCHOLARSHIP*
• NASA Trips
• Gadgets
• Cash Prizes

SCORE 2025 FOR GRADES 7-12
INDIA'S LARGEST SCHOLARSHIP EXAM

For students of classes 3 to 11 (CBSE & STATE) రిజిస్ట్రేషన్లు జరుగుతున్నవి
శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్
Sri Chaitanya Educational Institutions | Infinity Learn
Scan the QR code for Registration
Exam Dates
28 సెప్టెంబర్ & 12 అక్టోబర్ 2025

SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040-6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score

శ్రీచైతన్య విద్యాసంస్థలు

వార్త

చాతుర్యం వల్ల కష్టాలను అధిగమించొచ్చు, సోమరితనం కష్టాలను కొని తెస్తుంది.

-ఐ.జాన్సన్

# పొంచి ఉన్న క్షీర సంక్షోభం!


మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. ఇది అది అని కాదు అన్ని కల్తీమయమైపోతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీఅవేవీ అడ్డుకోలేకపోతున్నాయి. భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా కల్తీ మానవ జీవనానికి సవాలుగా మారుతున్నదని అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకున్న సందర్భాలు ఉన్నాయి. దేశప్రజలకు విక్రయించే పాలల్లో అధికశాతం కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహారభద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధిక శాతం శ్యాంపుల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని నిలదీసింది. ఈ దురాగాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికార గణంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా ముప్పైశాతం లోటు ఉన్నట్లు అధికార గణాంకాలే చెబుతున్నాయి. హోటళ్లలో విక్రయించే పన్నీర్‌బటర్ మసాలా వంటికూరల్లో సింథటిక్ పాలనే అధికంగా వాడుతున్నట్లు ఎన్నోసార్లు పట్టుబడిన సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే భారీ ఎత్తున కల్తీ బయటపడింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడుతున్నారు. గత నెలలో కూడా పట్టుబడ్డాయి. అంతకుముందు ఒక పాల వ్యాపారి ఇంటిపై దాడి చేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనాలతో తయారుచేసిన పాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఎక్కడ బడితే అక్కడ, ఏ నీళ్లు అంటే ఆ నీళ్లు పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంతటి ప్రభావం చూపుతున్నదో గుర్తించడంలేదు. మరొక పక్క పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను కోట్లాది రూపాయల వ్యయంతో సరఫరా చేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటు కాక ఎనభైశాతం మంది లబ్ధిదారులు పాడిపశువులను అమ్ముకున్నారు. చివరకు పరిస్థితి ఎలా వచ్చిందంటే గ్రామాల నుంచి నగరాలకు, పట్టణాలకు కాకుండా నగరాలు, పట్టణాల నుండే గ్రామాలకు పాలప్యాకెట్లు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న డైరీలు నష్టాలబాటలో మూసివేతకు దగ్గరల్లో చేరుకున్నాయి. రాయితీలు, సబ్సిడీలు అన్నదాతలకు సకాలంలో అందడం లేదు. అందుకే రైతులు దానిని వదిలించుకునేందుకు ఆరాటపడుతున్నారు. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడిపెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేదల పరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. ఆ కోణంలో భారత్‌అడుగులు వేయాల్సిన అవసరం గూర్చి కూడా ఆయన పదేపదే చెప్పారు. కానీ ఆ దారిలో అడుగులు వేయలేకపోతున్నారు. ఎన్నో పథకాలు చేపడుతున్నా, మరెన్నో సబ్సిడీలు ఇస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాలతోసహా భూముల ధరలు విపరీతంగా పెరగడంతో పశువులను మేపుకునేందుకు బీడుభూములు కరవైపోయాయి. రైతులు ఎవరి భూములకు వారు పటిష్టమైన కంచెలు వేసుకుంటున్నారు. ఫలితంగా దాణానో, గడ్డో కొని వేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అది రైతుకు గిట్టుబాటు కావడంలేదు. ఫలితంగా చిన్నసన్నకారు రైతుల్లో అధికశాతం పాడిపరిశ్రమకు మంగళంపాడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు క్షేత్ర స్థాయిలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని అందుకు అనుగుణంగా పాల ఉత్పత్తిని పెంచేందుకు రైతులకు చేయూతనిస్తేతప్ప ఈ సమస్య అధిగమించే అవకాశాలుకన్పించడం లేదు. ఇందులో నిర్లక్ష్యంచేస్తే పాల ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం మరింతగా పెరిగి అది పూడ్చేందుకు కల్తీ పాలు విస్తరించి ప్రజారోగ్యాన్ని కాటువేయక తప్పదు.

బాధ్యతని ఇతరులపై మోపడం కన్నా పంచుకోవడంలోనే ఉపశమనం ఉంటుంది.



జార్జి ఇలియట్

మనకున్న దానితో సంతృప్తిపడడం సబబే అయినా మన స్వభావాన్ని మాత్రం సంస్కరించుకోవాలి.



షేక్‌స్పియర్

# మళ్లీ సాధారణ మణిపూర్ సాధ్యమా?

**రెండుతెగల విషయంలో పారదర్శకత ప్రదర్శించని, తమ తెగ కొమ్ముకాయాలనే అధికారుల వల్లనే ఈ పరిస్థితులు వచ్చాయని చాలా మంది పరిశీలకులు నమ్ముతున్నారు. అలాంటి లోపాలను పరిగణనలోకి తీసుకొనే చర్యలు కేంద్రం తీసుకుంటే క్రమేపీ విభజనతో కూడిన ఆలోచనా విధానంలో మార్పు వచ్చే అవకాశం ఉంది. మళ్లీ అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని, ప్రజాపాలనను నెలకొల్పాలని, రాష్ట్రపతి పాలనను తీసేయాలని కొందరు ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి ఎక్కువ మంది ఎమ్మెల్యేలు వలు సపోర్టు చేస్తారని వారి వాదన. హ్రస్వదృష్టితో కాకుండా, పారదర్శకంగా దూరదృష్టితో కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు, తొందరపడకుండా, స్వలాభం చూసుకోకుండా తీసుకోగలుగుతేనే ప్రజలలో మళ్లీ నమ్మకం ఏర్పడి మణిపూర్ మామూలు స్థితికి వచ్చే అవకాశం ఉంది. ఇరుతెగల ప్రజాప్రతినిధుల ఏకాభిప్రాయం సాధించగలుగుతేనే మణిపూర్‌లో శాంతి ఏర్పడుతుంది.**



రావులపాటి సీతారాంరావు

పహల్గాం సంఘటన కొన్ని అత్యంత ప్రాధాన్య విషయాలను మరుగుపడేసింది. వాటిల్లో మణిపూర్ ఒకటి. జాతుల మధ్యవైరం, మణిపూర్‌ను అల్లకల్లోలం చేసింది. బిజెపి పార్టీకి చెందిన ముఖ్యమంత్రి ఎన్. బిరేన్‌సింగ్ రాష్ట్రంలో చెలరేగిన అల్లర్లను కంట్రోల్ చేయడంలో విఫలమయినందున మూడు నెలల క్రిందట ప్రసిడెంట్ పాలన ఆ రాష్ట్రంలో ప్రకటించడం జరిగింది. రాష్ట్రపతి పాలనతో చాలావరకు అల్లర్లు, వీధుల్లో కాల్పులు సద్దుమణిగాయి. మే 2023 నుంచి మొదలైన ఈ శాంతి భద్రతల సమస్య కొంతవరకు నియంత్రణలోకి వచ్చినట్లుగా ఉంది. పోలీసుల నుంచి లూఠీ చేయబడ్డ తుపాకులూ, మందుగుండు సామాగ్రి మిలిటెంట్లు తిరిగి ఇచ్చేశారు. వీధుల్లో ఇదివరికటిలా ఇష్టమొచ్చిన రీతిలో తిరగటం మానేస్తారు. అయినంతమాత్రాన పూర్తిగా శాంతిస్థాపన మణిపూర్‌లో జరిగినట్లుగా భావించటం తగదు. ప్రజల రాకపోకలు, సరుకుల రవాణా, హైవేస్‌లోనూ పర్వత ప్రాంతాల్లోనూ, లోయ ప్రాంతాల్లోనూ సాధారణ స్థాయిలో ఇంకా ఇబ్బందులు లేకుండా జరిగే పరిస్థితులు రాలేదు. మైతీయి, కుకీజో అనే రెండు తెగల మధ్య 2023 సంవత్సరం నుంచి అనేక విషయాలల్లో వైషమ్యాలు వచ్చాయి. మైతేయి తెగ ఇంఫాల్ వాలీ ప్రాంతంలో, కుకీజో తెగ చుట్టుపక్కల ఉన్న పర్వత ప్రాంతాల్లో నివసిస్తారు. భూ తగాదాలూ, వనరులు పంచుకోవటంలోనూ, అవకాశాలు అందిపుచ్చుకోవటంలోనూ, మణిపూర్ రాష్ట్రంలోని ఈ రెండు గ్రూపుల మధ్య శాంతి భద్రతలు స్తంభించే స్థాయికి సంఘర్షణలు చెలరేగాయి. ప్రసిడెంట్ పాలనతో అస్తవ్యస్త పరిస్థితులు ఈ మధ్యనే కొంత కుదుటపడ్డాయి. కానీ సంఘర్షణకు దారితీసిన సమస్యలు పరిష్కారం లేకుండా అంతే ఉండటం వల్ల సర్దుబాటు స్థితి వచ్చిందని చెప్పలేం. పర్వత ప్రాంతాల్లోని ప్రజలూ, వ్యాలీలోని వారు ఇంకా వారివారి నివాసాలకూ, గ్రామాలకూ చేరుకోలేదు. సంఘర్షణల అదుపు తర్వాత కూడా భయం భయంగా బయటనే కాలం గడుపుతున్నారు. షిరుయిలిల్లీ ఫెస్టివల్ ఇంపాల్ వ్యాలీలో ఈ మధ్య జరిగినప్పుడు ఆ ప్రాంతం జిల్లా యుక్రుల్‌లోకొన్ని సంఘటనలు జరగడంతో మళ్లీ ఇబ్బందుల్లోనే ప్రజలు గడుపుతున్నారా అనే అనుమానం కలుగుతున్నది. స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు బస్సు కొందరు పత్రికా విలేకర్లతో కుకీ-జోకు దగ్గరగా ఉన్ననివాస ప్రాంతాల్లోకి వచ్చినప్పుడు కొందరు సెక్యూరిటీగా ఉన్నవారు బస్సుకు స్టేట్ పేరును కప్పిపుచ్చే విధంగా స్టికర్స్ అంటించడంతో రగడ ప్రారంభమయింది. ఏ గొడవలూ తలెత్తకుండా చేయడానికి భద్రంగా బయటకు పోవడానికి బహుశా జర్నలిస్టులు ఆవిధంగా చేసి ఉండవచ్చు. కానీ అక్కడివారు ప్రత్యేక రాష్ట్రం కోసం, ఆ విధంగా మణిపూర్ రాష్ట్రం పేరును కప్పిపుచ్చారని తప్పుగా అర్థం చేసుకున్నారు. కుకీ-జో పర్వత ప్రాంతంలోని ప్రజలు కోరుకుంటున్నది ప్రత్యేక రాష్ట్ర హోదానే. అయితే గొడవ పతాకస్థాయికి చేరుకోక మునుపే ఫెస్టివల్ నిర్వహిస్తున్నవారు గట్టిగా గొడవ చేసే



వారిని కట్టడి చేయడంతో పరిస్థితి సద్దుమణిగింది. కేంద్ర ప్రభుత్వానికి మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొల్పటం ఒక గడ్డు సమస్యగానే మిగిలింది. అయితే కేంద్ర ప్రభుత్వం ఇరు పక్షాల వారిని అంటే ఇరు తెగలవారిని గట్టి చర్యలతో అదుపులో పెట్టకపోతే శాంతిభద్రతలకు భంగం మాట అటుంచి మరింత కల్లోల మణిపూర్‌ను చూడక తప్పదేమో! రాష్ట్రపతి పాలన కేవలం నిప్పుల మీద నీళ్ల చల్లడం లాంటిదే. అసలు మూలాల్లోకి వెళ్లి వాలీలోని ప్రజలకూ పర్వతశ్రేణి ప్రజలకు ఒక అవగాహన త్వరితగతిన కుదర్చకపోతే మణిపూర్ రాష్ట్రం ఒకే రాష్ట్రంగా మనుగడ సాగించడం అసాధ్యమేమో. రెండు తెగలను రెచ్చగొట్టే రాజకీయాలనూ, నాయకులనూ అదేధోరణిలో నిర్లిప్తంగా ఉపేక్షిస్తే, పరిస్థితులు కేంద్ర పరిధి దాటిపోవచ్చు. భారత దేశంలోని ప్రాంతీయ ప్రజల అనుభవాలనూ, వారి ఉద్యమాలనూ ఒక్కసారి తిరిగేసి చూసుకుంటే విభేదాల కారణాలు కేవలం మాటపట్టింపుతోనో, పదవి రాని పరిస్థితిలోనో, ఇగోల వల్లనో రాజకీయ నాయకులు నిప్పును రాజేసి, మంటను ప్రజ్వలింపచేసి వెనక్కురాని పరిస్థితులను కల్పించి రెండు కాదు, మూడు నాలుగు రాష్ట్రాలుగా ప్రజలను విభజించే విధంగా వాతావరణాన్ని విజయవంతంగా కల్పించగలరు. మణిపూర్ కాకులు చింపిన విస్తరికాక మునుపే కేంద్రం కఠిన చర్యలు, సమయోచిత కారణాలతో తీసుకోగలుగుతేనే మణిపూర్ విభజింపబడని రాష్ట్రంగా ఉంటుంది. కేవలం తెగలను ముందుపెట్టుకొని విధ్వంసాన్ని సృష్టించే వారిని తగు రీతిలో అదుపులో ఉంచక తప్పని పరిస్థితి. శాంతికోసం రాజకీయంగా మణిపూర్ ప్రజల శ్రేయస్సుకోసం కేంద్రం కూడా ఎత్తుగడలు వేయకతప్పదు. అయితే ప్రభుత్వంలోని పార్టీ మనుగడ కోసం ఆ సర్దుబాట్లు తలపెట్టే, బిజెపి పార్టీ మణిపూర్‌లో అధికారంలో ఉండికూడా వెనకడుగు వేయాల్సిన పరిస్థితులు ఏర్పడటం మరిచిపోకూడదు. మెజార్టీ ఒప్పుదలను సాధించే విధంగా కేంద్రం మణిపూర్‌లో అడుగులు వేయాలి. శాంతి పరిరక్షణ తర్వాత ప్రభుత్వం ఎవరు ఏర్పాటు చేయాలి అన్నది సమస్య కాదు. ఎవరు ప్రభుత్వంలోకి వచ్చినా మణిపూర్‌లోని రెండు తెగల ప్రజలు ఒకే తాటిమీద మనుగడ సాధిస్తున్నాయా లేదా అన్నదే ముఖ్యమైన అంశంగా తీసుకోదల్చుకున్న చర్యల్లో భాగంగా ఉంటేనే పరిష్కారాలు ఫలవంతంగా ఉంటాయి. ఆమోదయోగ్యమైన వాతావరణ ఏర్పడుతుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ వ్యవస్థలపై అపనమ్మకం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని విశ్లేషకులూ అక్కడి పరిస్థితుల అవగాహన ఉన్నవారూ అంటున్నారు. రెండుతెగల విషయంలో పారదర్శకత ప్రదర్శించని, తమ తెగ కొమ్ముకాయాలనే అధికారుల వల్లనే ఈ పరిస్థితులు వచ్చాయని చాలా మంది పరిశీలకులు నమ్ముతున్నారు. అలాంటి లోపాలను పరిగణనలోకి తీసుకొనే చర్యలు కేంద్రం తీసుకుంటే క్రమేపీ విభజనతో కూడిన ఆలోచనా విధానంలో మార్పు వచ్చే అవకాశం ఉంది. మళ్లీ అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని, ప్రజాపాలనను నెలకొల్పాలని, రాష్ట్రపతి పాలనను తీసేయాలని కొందరు ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి ఎక్కువ మంది ఎమ్మెల్యేలు వలు సపోర్టు చేస్తారని వారి వాదన. హ్రస్వదృష్టితో కాకుండా, పారదర్శకంగా దూరదృష్టితో కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు, తొందరపడకుండా, స్వలాభం చూసుకోకుండా తీసుకోగలుగుతేనే ప్రజలలో మళ్లీ నమ్మకం ఏర్పడి మణిపూర్ మామూలు స్థితికి వచ్చే అవకాశం ఉంది. ఇరుతెగల ప్రజాప్రతినిధుల ఏకాభిప్రాయం సాధించగలుగుతేనే మణిపూర్‌లో శాంతి ఏర్పడుతుంది. ●

# అదుపులేని మైక్రోఫైనాన్స్‌ల ఆగడాలు!

కామిడి సతీష్ రెడ్డి

ఉభయ తెలుగు రాష్ట్రాలలో మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలు శృతి మించిపోతున్నాయి. గతంలో పలువురు పేద మహిళల ప్రాణాలు బలిగొన్న మైక్రో ఫైనాన్స్‌లు మళ్లీ విజృంభిస్తున్నాయి. పేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా పతనం చేస్తూ వారిపాలిట శాపంగా మారిన మైక్రో ఫైనాన్స్‌లను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం నిషేధించింది. తిరిగి పుంజుకున్న మైక్రో ఫైనాన్స్‌లు ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుంటూ పడగ విప్పుతున్నాయి. తీసుకున్న రుణాన్ని ప్రతీవారం చెల్లించాల్సిన మైక్రోఫైనాన్స్‌ల ఊబిలో పేదవర్గాలు కూరుకుపోతున్నాయి. మరోసారి పాత దుర్ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు. సమభావన సంఘాలు, స్త్రీనిధి, ముద్ర తదితర రూపకాలలో ప్రభుత్వం రుణాలను అందిస్తున్నప్పటికీ పలువురు మహిళలు తక్షణ ఆర్థిక అవసరాల కోసం మైక్రో ఫైనాన్స్‌లను ఆశ్రయిస్తున్నారు. కానీ తిరిగి చెల్లింపులో ఇబ్బందులకు గురవుతూ మానసిక, ఆర్థిక క్షోభకు గురవుతుండగా నెలవారీగా చెల్లించాల్సిన బ్యాంకు లింకేజీ రుణాలను చెల్లించలేకపోతున్నారు. దీంతో మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలను ప్రారంభంలోనే నియంత్రించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. భారత బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాల చెల్లింపులో మహిళా సంఘాలే అగ్రగామిగా ఉంటున్నాయి. ఏ ఒక్క సభ్యురాలు రుణ వాయిదాల చెల్లింపులో ఆలస్యం చేసినా మిగతా సభ్యులు బాధ్యత వహిస్తూ ఆ మహిళతో రుణవాయిదా చెల్లింపచేయడమో లేదా తామే భరించడమో చేస్తున్నారు. దీంతో మహిళా సంఘాల రికవరి సుమారు 100 శాతంగా ఉంటోంది. దీంతో మహిళల ఆర్థిక అవసరాలు, రుణాల చెల్లింపులో నిజాయితీని ఆసరాగా చేసుకుంటూ పలు మైక్రోఫైనాన్స్‌లు విజృంభిస్తున్నాయి. ఆర్‌బీఐ అనుమతులు, నిబంధనల మేరకే మైక్రోరుణాల మంజూరు ప్రక్రియను నిర్వహిస్తున్నామంటూ మైక్రోఫైనాన్స్‌ల ఏజెంట్లు పట్టణాలలోని బస్తీలు, గ్రామాల్లో ఇల్లిల్లు తిరుగుతున్నారు. 10 మందితోసంఘాలు ఏర్పాటు చేయించి రుణ మంజూరు తంతును పూర్తిచేసి వారంవారం రుణ వాయిదాలను వసూలు చేస్తున్నారు. మొదటి విడతగా ఒక్కో సభ్యురాలికి రూ.30వేల మైక్రో రుణం మంజూరు చేస్తూ క్రమేపీ రుణపరపతిని పెంచుతున్నారు. అంతేకాక ఆస్తులపై మార్టిగేజీ లోన్‌లు కూడా



ఇస్తున్నారు. దీంతో పలువురు మహిళలు సంఘాలుగా ఏర్పడిన స్తోమతకు మించి మైక్రోరుణాలను స్వీకరిస్తూ చెల్లించలేక చతకిలపడుతున్నారు. రుణ వాయిదా చెల్లించే రోజున ఇంటికి తాళంపెట్టి వెళ్తున్న సందర్భాలు, ఫోన్‌లో అందుబాటులో ఉండని పరిస్థితులు పెరుగుతున్నాయి. దీంతో సంఘం మిగతా సభ్యులు, మైక్రోఫైనాన్స్ ప్రతినిధులు సభ్యురాళ్ల ఇంటి ముందు గొడవలు చేస్తున్నారు. గతంలో రుణగ్రహీతలైన సభ్యురాళ్లు మరణిస్తే రుణ చెల్లింపు జరిపే వరకు అంత్యక్రియలు నిర్వహించకుండా అడ్డుకున్న పరిస్థితులు ఉండేవి. నేడు కూడా అలాంటి దుర్ఘటనలు పునరావృత్తమయ్యే ప్రమాదాలు ఉన్నాయని పలువురు అంటున్నారు. మహిళలతోపాటు పురుషులు కూడా సంఘాలుగా ఏర్పడి మైక్రోరుణాలు పొందుతుండటంతో ఆయా కుటుంబాలపై ఆర్థిక భారం మరింత పెరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా డివిజన్ మండల కేంద్రాల్లో వేలాది మైక్రోఫైనాన్స్‌లు వున్నా అన్ని చెన్నై రాష్ట్రం నుండే కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉన్నాయి రూ.30 వేల నుంచి రూ.2లక్షల వరకు ఇస్తున్న రుణాలను 48 వారాల్లో సమ వాయిదాలతో చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క వాయిదా చెల్లింపులో ఆలస్యం జరిగినా భారీ జరిమానాతో వసూళ్లచేస్తున్నారు. సకాలంలో వాయిదాలు చెల్లించని రుణ గ్రహీతల పరువును బజారులో నిలదీస్తున్నారు. దీంతో వాయిదాల చెల్లింపునకు కూడా పలువురు మహిళలు అధిక వడ్డీతో అప్పులు చేస్తున్న పరిస్థితి. ఈ క్రమంలో మైక్రోఫైనాన్స్‌లను నిషేధించాలంటూ మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో పలు పేద కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదాలు ఉన్నాయి. అవగాహనరాహిత్యం, ఆర్థిక అవసరాలకోసం అధికవడ్డీతోరుణాలు తీసుకుంటున్న పలువురు మహిళలు వాయిదాలు చెల్లించలేక మొహం చాటేస్తున్న పరిస్థితిఉంది. స్తోమతకు మించి రుణాలు మంజూరు జరుగుతుండడంతో తిరిగి చెల్లించలేక ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ప్రభుత్వంస్పందించకుంటే త్వరలోనే గత దుర్ఘటనలు పునరావృత్తమయ్యే ప్రమాదం ఉంది. మైక్రో ఫైనాన్స్‌ల రుణాలతో సమ భావన, స్త్రీనిధి రుణాలను పలువురు మహిళలు సక్రమంగా చెల్లించలేకపోతున్నారు. మైక్రోరుణవాయిదా ప్రతీవారం చెల్లించాల్సి ఉండడంతో బ్యాంకు లింకేజీ రుణాలను మహిళలు సక్రమంగా చెల్లించలేకపోతున్నారు. వారంవాయిదా చెల్లింపులోఏమాత్రం ఆలస్యంజరిగినా మైక్రోఫైనాన్స్ ఏజెంట్లు సంబంధిత మహిళలను వేధింపులకు గురిచేస్తున్నారు. దీంతోప్రభుత్వం మైక్రో ఫైనాన్స్‌లపై చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో లింకేజీ రుణాల బకాయిలు పెరగడంతో పాటు పలువురు మహిళల జీవితాల్లో మైక్రో రుణాలు తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ప్రభుత్వాలు వీని మీద ఆంక్షలు విధించాలి. ●

# ప్రజావాక్కు



### తెలగ కులాన్ని బీసీగా గుర్తించాలి

దశాబ్దాలుగా అన్ని రంగాల్లో వెనకబడి కుంగిపోతున్నా తెలగ కులాన్ని బీసీగాగుర్తించాలి. గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో కాపుకులంతో తెలగ కులాన్ని జతచేయడం వల్లనే ఉత్తరాంధ్రలో ఉన్న తెలగ కులాన్ని బీసీగా గుర్తించడం లేదు. ఎందుకంటే కాపులు ఆర్థికంగా బలమైన వారు కాని తెలగకులస్తులు కేవలం వ్యవసాయాన్ని నమ్మి ఆర్థికంగా ఎదగలేకపోయారు. రిజర్వేషన్లు లేకపోవడంవల్ల ఉద్యోగులు సంపాదించలేకపోయాం. రాజకీయాల్లో రాణించలేకపోయం. అందుకే మా జీవితాల్లో ప్రగతి సూర్యోదయాన్ని చూడలేకపోయాం. మా కన్నీటి కథలు పాలించే ప్రభుత్వాలను కదిలించలేకపోయాయి. ఇది చాలా బాధాకరం. అందుకే ఉత్తరాంధ్రలో తెలగకులాన్ని జాగృతం చేయడానికి కంకణం కొట్టుకుంటున్నాం.

- గన్ని అశోక్ కుమార్, విశాఖపట్నం

### మహానాడు తీర్మానాలు

ఇటీవల జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో అనేక అద్భుతమైన తీర్మానాలు ఆమోదించడాన్ని గమనించడం హర్షదాయకం. రైతు సంక్షేమం, యువత ఉపాధి, మహిళాసాధికారత, ఆర్థిక స్వావలంబన, పేదరిక నిర్మూలన, సమానత్వం వంటి అనేక కీలక అంశాలపై పార్టీ తీసుకున్న స్పష్టమైన దిశ, అభివృద్ధిపట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. అయితే ఇటువంటి సదస్సుల్లో తీర్మానాలుచేయడం ఒక్కటేసరిపోదు. అవి కేవలం ప్రకటనలుగా, కాగితాలపైనే మిగిలిపోకుండా, కార్యాచరణ రూపంలో అమలవుతాయని ప్రజలు ఆశిస్తున్నారు. తీర్మానాలు ఆచరణలో పెట్టగలిగితే, ఆంధ్రప్రదేశ్ తిరుగులేని అభివృద్ధి దిశగా అడుగులు వేయగలదు. ప్రజలు నమ్మే నాయకత్వం అంటే మాటకంటే మించి చేసే కార్యం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఉపాధి హామీ కార్యక్రమాలు చేపట్టాలి

భూమి అభివృద్ధి కార్యక్రామాలవల్ల భూమి చదును పనుల వల్ల రైతు కోణంలో ఉపాధి హామీపని రైతులకు ఉపయోగకరంగా మారుతుంది. బీడు భూమినిసాగులోకి తేవడంవల్ల రైతు భూమి పంటకు యోగ్యంగా మారడం వల్ల రైతుసంపద కూడా పెరుగుతుంది. ప్రభుత్వం ఇటువంటి పనిని ప్రోత్సహించాలి.

- భారత అవినాష్, జనగామ

### బి.ఆర్.ఎస్‌లో లుకలుకలు

బి.ఆర్.ఎస్.పార్టీ రాజకీయ, కుటుంబ లుకలుకలతో, కాంగ్రెస్, బి.జె.పి.ల ప్రభావంతో నీరసించి వెనుకబడిపోతున్నది. అయినా కె.టి.ఆర్, హరీష్ రావులు తమ నైపుణ్యంతో పార్టీ మనుగుడుకు భంగం రాకుండా కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఎండగడుతూ ముందుకు సాగుతున్నారు. ఈ మధ్యలో కె.సి.ఆర్. తనయ కవిత తన రహస్య లేఖ బహిర్గతం కావడంతో బి.ఆర్.ఎస్. పార్టీ పునర్వికాసానికి బీటలు పడుతున్నాయి. ఆమె కాంగ్రెసు పార్టీలో చేరతారని, కొంతమంది ఎమ్.ఎల్.ఏ.లను తనతో తీసుకువెడతారని వార్తలు వైరల్ అయ్యాయి. జాగృతి పార్టీ పెడతారనివస్తున్నవార్తలు వాస్తవరూపం దాలిస్తే బి.ఆర్.ఎస్. బలం పలుచబడిపోవడం ఖాయం. ఆంధ్రలో షర్మిల రాజకీయ పాత్రను ఎవరూ పట్టించుకోవట్లేదు. ఇదే పరిస్థితిని తెలంగాణాలో కవిత ఎదుర్కొనవలసి వస్తుంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### శాంతికి మార్గం చూపే సాధనం

మంచితనాన్ని మించినది ఏదీ లేదు. కరడు రాతి గుండెను సైతం కరిగించగల శక్తి మంచితనానికి ఉంది. మంచితనం గల మనిషి సాటి మనిషికి సాయం చేస్తాడు. తన మంచితనంతో శత్రువును సైతంమిత్రుడిగా చేసుకోగలుగుతాడు. అందరికి అవసరంగా నిలుస్తాడు. ఈ విధంగా మంచితనం మనిషికి ఎంతో మేలు చేస్తుంది. అందుకే సమాజంలో ప్రతిఒక్కరు మంచితనంతో మసలుకోవటం అలవరుచుకోవాలి. మంచితనం కరవైతే సమాజంలోశాంతిసౌఖ్యాలు కూడాకరవవుతాయి. శాంతి సౌఖ్యాలకు మార్గం చూపే సాధనం నిస్సందేహంగా మంచితనమే.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### అంతా రాజకీయమే

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక పాకిస్థాన్‌తో మూడుసార్లు యుద్ధం జరిగింది. ఆ మూడుసార్లు భారతే విజయం సాధించింది. అప్పట్లో లక్షలాది మంది సైనికులు, అత్యాధునిక ఆయుధాలు భారత్ వద్ద లేకపోయినా, పాక్‌పై అలవోకగా విజయంసాధించగలిగింది. అయితే ఆసమయంలో ప్రధాన మంత్రులుగా ఉన్నవారు సైనికులు సాధించిన విజయాలను తమ విజయాలుగా చెప్పుకోలేదు. ఎలాంటి ప్రచారం చేసుకోలేదు. యుద్ధం చేసి గెలిచింది సైనికులు కాబట్టి. ఆ సమయంలో ప్రధాన మంత్రులుగా ఉన్నవారు ఇతర రాజకీయ నాయకులు విజయోత్సవాలను చేసుకోలేదు.

-మిథునం, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# వృత్యంతర శిక్షణ ఉపాధ్యాయులకు ఉపయోగమేనా?

భాస్కర్ యలకంటి

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని కొఠారి కమిషన్ వ్యాఖ్యానించింది. ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి. తరగతి గదిలో బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులను ఆకళింపు చేసుకొని ఎప్పటికప్పుడు నవీకరణ చెందవలసిన ఆవశ్యకత ఉన్నది. బోధనలో సరికొత్త మెలకువలను, బోధనకు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించడంతోపాటు నూతన వ్యూహాలకు పదును పెట్టడానికి గాను తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ(ఎస్సీ ఈఆర్టీ) నిత్యం ఉపాధ్యాయ లోకాన్ని సన్నద్ధం చేస్తున్నది. అందులో భాగంగానే పాఠశాలలు ప్రారంభం కావడానికి ముందే వేసవికాలంలో వృత్యంతర శిక్షణకు శ్రీకారం చుట్టింది. దీనికి గాను రాష్ట్ర, జిల్లా స్థాయిలలో శిక్షణ పొందిన రిసోర్స్‌పర్సన్స్ మండల స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణను అందిస్తున్నారు. పిల్లల్లో కనీస అభ్యసనా సామర్థ్యాలు లేవని పలునివేదికలు ఘోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పిల్లల్లో కనీస అభ్యసనా సామర్థ్యాలను తీసుకువస్తూనే వాటిని మరింతగా మెరుగుపరిచే క్రమంలో ఉపాధ్యాయునికి ఎదురయ్యేసవాళ్లకు ఈ వృత్యంతర శిక్షణ పరిష్కార మార్గాలను ఏ మేరకు చూపెడుతుందో పరిశీలిద్దాం! పిల్లల్లో అభ్యసన స్థాయి భేదాలు ఉండడం, ఆ అంతరాలను పూడ్చడానికి సరైన వ్యూహాలు కొరవడడం, దానికి తగ్గ సమయం కూడా లేకపోవడం వంటి లోపాలను గుర్తించిన పరిశోధన మండలి వాటిని సవరించడం కోసం ఈ వృత్యంతర శిక్షణకు పూనుకుంది. అభ్యసన సామర్థ్యాలను స్థాయిల వారీగా పెంపొందించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యం. ఈ శిక్షణలో భాగంగా రూపొందించిన కరదీపిక ఉపాధ్యాయునికి మార్గదర్శిగా నిలుస్తుందని, తార్కిక ఆలోచనకు పదునుపెడుతున్నదని, పిల్లల అభ్యసనంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి కొన్ని వ్యూహాలను అందించిందని, పాఠ్యపుస్తకాలకు అనుబంధంగా రూపొందించిన వర్క్ షీట్లలో ఉన్న కృత్యాలను ప్రాక్టీస్ చేయడంలో ఉపాధ్యాయునికి అనుసంధాన సాధనంగా ఉపయోగపడుతుందని, అంతేకాక ఉపాధ్యాయుడు క్షేత్రస్థాయిలో అవసరానికి అనుగుణంగా నూతన వ్యూహాలను రచించడానికి సైతం దోహదపడుతుందని విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు. పాఠ్యాంశాలలో అంతర్లీనంగా చోటుచేసుకున్న వివిధ సామర్థ్యాలను కరదీపిక ద్వారా తెలుసుకోవచ్చు. అట్లే మూసపద్ధతి బోధనకు స్వస్తిపలికి కనీస సామర్థ్యాల సాధన



కోసం ఉపాధ్యాయుడు నిశిత పరిశీలన చేయడానికి దోహదపడుతుంది. బోధనలో చోటుచేసుకున్న విభిన్న భావనలలో ఏ భావన విద్యార్థికి అత్యంత ఉపయోగకరమో దాని వైపు ఉపాధ్యాయుడు మొగ్గుచూపేలా చేస్తుంది. ఉదాహరణకు తెలుగు భాషా అభ్యసనంలో భాగంగా వివిధ ఉపగమక్రమాలను ఏర్పర్చుకొని సరైన సమగ్ర ఉపగమనాన్ని నిర్మించుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రాథమిక స్థాయి పిల్లలకు గట్టి పునాది వేయాలనే ఆశయంతో నూతన జాతీయ విద్యా విధానం2020 ద్వారా 'నిపుణ్ భారత్' కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా 'ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ' పేరుతో జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో కనీస సామర్థ్యాల పెంపుతో పాటు అభ్యసన ఫలితాలు రాబట్టడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి. పలు రాష్ట్రాలు వీటిని అనుసరిస్తూనే ఆయా రాష్ట్రాలకు అనుగుణంగా ప్రత్యేకంగా అదనంగా మరికొన్నింటిని జోడించుకుంటున్నాయి. ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీలో గణితం, భాషా పరిజ్ఞానాన్ని పరీక్షించడంతో పాటు ఇప్పుడు పరిసరాల విజ్ఞానాన్ని కూడా మూల్యాంకనం చేయనున్నారు. అంతేకాకుండా ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీకి కృత్రిమ మేధను జోడించి గణితంలో, భాషా పరిజ్ఞానంలో పిల్లల్లో మరింత ఆసక్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో సాంకేతిక సాధనాలు రూపకల్పన చేయబడ్డాయి. ఐటీ హబ్‌గా ఆవిర్భావం చెందుతున్న తెలంగాణ దేశంలోనే ముందు వరుసలో ఉందని, దక్షిణ భారతదేశంలోనే రాష్ట్రంగా నిలిచిందని పలువురు నిపుణులు పేర్కొంటున్నారు. యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్(అసర్) అనుసరించి దేశంలో తెలంగాణ రాష్ట్రం విద్యా ప్రగతి నివేదికలో అట్టడుగు స్థాయిలో ఉన్నప్పటికీ కరోనా తర్వాత దేశంలోని వివిధ రాష్ట్రాల నివేదికల్ని పరిశీలిస్తే గతంతో పోలిస్తే విద్యా ప్రగతి 6 శాతం వృద్ధి చెందినదని నివేదిక పేర్కొనడం విశ్లేషకుల్ని సైతం ఆశ్చర్యపరిచింది. దీనికి ప్రధానకారణం ఉపాధ్యాయులకు నిరంతరం అందిస్తున్న శిక్షణయే అని తేటతెల్లమైంది. కానీ కేవలం శిక్షణ ద్వారా మాత్రమే విద్యా ప్రగతిలో అనుకున్న స్థాయిని అందుకోలేమని దానికి ప్రభుత్వం కూడా నిర్మాణాత్మక చేయూత అందించవలసి ఉన్నదని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. మరోపక్క బహుళ తరగతి బోధన, బహుళస్థాయి బోధన ఒక సవాలుగా నిలుస్తున్నది. దీన్నిఅధిగమించడానికి విద్యార్థులు తక్కువ నమోదు ఉన్న పాఠశాలలను సమీప పాఠశాలలో విలీనం చేసి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు అనేకోణాన్ని ఆవిష్కరించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని విద్యాభిమానులు కోరుకుంటున్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలంటే బడ్జెట్‌లో విద్యకు 30శాతం నిధులు కేటాయించాలని అలాకాకున్నా కనీసం 15-20శాతం వరకు కేటాయించాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ●

మోజాయిక్
గత వారం రోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
హైదరాబాద్ fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-6-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 122 పేజీలు: 10+4 వెల: 6.50

వరదలతో మణిపూర్ అతలాకుతలం 9
నాన్‌బెయిలబుల్ వారంటుపై జార్ఖండ్ హైకోర్టుకు రాహుల్

# దూసుకెళ్తున్న తెలంగాణ



భూభారతితో భూ యజమానులకు భరోసా

కోటి మంది ఆడబిడ్డలు కోటీశ్వరులే..

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో సిఎం రేవంత్

పెరేడ్‌గ్రౌండ్స్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో జెండా వందనం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్

## ప్రపంచంతో పోటీపడేలా 'తెలంగాణ రైజింగ్ 2047'

పదేళ్ల బిఆర్ఎస్ పాలనను తిరస్కరించి ప్రజలు ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పారు..

నాటి తప్పిదాలు సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నాం

తెలంగాణను ప్రపంచ వేదికగా మారుస్తున్నాం: ముఖ్యమంత్రి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 2:** ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ రైజింగ్2047 పాలసీ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను గొప్ప అభివృద్ధి పథంలో నడిపించాల్సి ఉందన్నారు.తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనేకాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్‌వన్‌గా నిలిపే దిశగాప్రజాప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోందని చెప్పారు. పారదర్శక >>6

## తెలంగాణ, కితాక్యుషూ పరస్పర సమకార ఒప్పందం

కితాక్యూషూ నగరం ఎకో టౌన్ మోడల్‌తో చాలా ప్రేరణ పొందా

విద్యార్థులు జపనీస్ భాష నేర్చుకోవాలనుకుంటున్నారు

కితాక్యూషూ సిటీ మేయర్‌తో సిఎం రేవంత్‌రెడ్డి భేటీ 6

## జెఇఇ అడ్వాన్స్‌డ్ -2025లో తెలుగు విద్యార్థుల హవా



ఇడబ్ల్యుఎస్‌లో వంగాల అజయ్ రెడ్డి ఫస్ట్ ర్యాంక్ | ఆలిండియా మొదటి ర్యాంక్ రజత్ గుప్తా | ఆలిండియా మహిళా టాపర్‌గా దేవదత్ మాజ్హి

ఇడబ్ల్యుఎస్‌లో వంగాల అజయ్ రెడ్డి ఫస్ట్ ర్యాంక్

ఒబిసి-ఎన్‌సిఎల్ జ్ఞాన రుత్విక్ సాయి టాప్

ఆలిండియా మొదటి ర్యాంక్ రజత్ గుప్తా

నేటి నుంచి జోసా కౌన్సెలింగ్ ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీల్లో బిటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జెఇఇ) అడ్వాన్స్‌డ్-2025 ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. జనరల్-ఈడబ్ల్యూఎస్ కోటాలో వంగాల అజయ్ రెడ్డి ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సాధించగా, ఓబిసి-ఎన్‌సిఎల్ కోటాలో ధర్మన జ్ఞాన రుత్విక్ సాయి ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. జెఇఇ అడ్వాన్స్‌డ్-2025లో రజత్ గుప్తా 332 మార్కులతో ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. ఐఐటీ ఢిల్లీ జోన్‌కి చెందిన రజత్ గుప్తా మొదటి ర్యాంకన సాధించాడు. జెఇఇ అడ్వాన్స్‌డ్-2025 ఫలితాలను ఐఐటీ కాన్పూర్ సోమవారం విడుదల చేసింది. జెఇఇ అడ్వాన్స్‌డ్‌కి దేశంలో 1,87,223 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,80,422 మంది పరీక్షకు హాజరయ్యారు. అందులో 54,378 మంది అర్హత సాధించారు. 1,43,810 మంది బాలురు అడ్వాన్స్‌డ్‌కి దరఖాస్తు >>6

సత్తా చాటిన గురుకుల విద్యార్థులు 6

ఉగ్రవాదం, సైబర్ నేరాలపై భారత్, పరాగ్వే

## ఉమ్మడిపోరు

ద్వైపాక్షిక భేటీలో ప్రధాని మోడీ, పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా



సోమవారం న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోడీతో భేటీ అయిన పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా

**న్యూఢిల్లీ, జూన్ 2 :** ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశం మరియు పరాగ్వే ఐక్యంగా ఉన్నాయని మరియు సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి ఉమ్మడి సవాళ్లను ఎదుర్కోవడానికి ఐక్యంగా పనిచేయడానికి అపారమైన అవకాశం ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం అన్నారు. పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా పలాసియోస్‌తో ప్రతినిధి బృందం స్థాయి చర్చలలో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. మొత్తం >>6



## 5న కాదు..11న కాళేశ్వరం విచారణకు కెసిఆర్

మాజీ సిఎం కోరిన మేరకు తేదీని మార్చిన ఘోష్ కమిషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్2:** కాళేశ్వరం విచారణ కమిషన్ ముందు బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కావాల్సిన తేదీ మారింది. గతంలో ఆయన ఈ నెల 5న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తాజాగా కేసీఆర్ విజ్ఞప్తి మేరకు విచారణ తేదీని ఈనెల 11కు మార్చారు. ఈ మేరకు కాళేశ్వరం అక్రమాలపై విచారణ జరుపుతున్న పీసీ ఘోష్ కమిషన్ ప్రకటన విడుదల చేసింది. కాగా, ఇటీవల జూన్ 5న విచారణకు కేసీఆర్ రావాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసుల్లో పేర్కొంది. అలాగే జూన్ 6న ఎమ్మెల్యే హరీశ్‌రావు, జూన్9న ఎంపీ ఈటల రాజేందర్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ ముగ్గురు కమిషన్ కార్యాలయంలో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ప్రాజెక్టు, ఆనకట్టల నిర్మాణంపై అప్పటి ప్రభుత్వ పెద్దలను సైతం కమిషన్ విచారించనుంది. సీఎంగా, కొంతకాలం ఇరిగేషన్ మంత్రిగా ఉన్న కేసీఆర్, కొంతకాలం ఇరిగేషన్, ఆర్థిక మంత్రిగా ఉన్న హరీశ్‌రావు, కొంతకాలం ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్ పని చేశారు. ఎంపీ ఈటల రాజేందర్ అనంతరం పరిణామాల దృష్ట్యా బీజేపీలో చేరిన కూడా కమిషన్ విచారణకు పిలిచింది. సహజ న్యాయసూత్రం ప్రకారం ముగ్గురి వాదనలను వినాలని కమిషన్ నిర్ణయించింది. ముగ్గురి వాగ్మూలాలను పీసీ ఘోష్ కమిషన్ రికార్డ్ చేసుకోనుంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ >>6



## నేటినుంచి అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు

-మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, జూన్ 2,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం తమ స్వార్థం కోసం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరచిన విధానాన్ని జరిగిన తప్పులను సరిచేసి మొత్తం వ్యవస్థను ప్రక్షాళనచేసి భూ పరిపాలనను ప్రజల వద్దకే తీసుకువెళ్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సులపై సోమవారం మంత్రి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజాగా నేటి నుంచి 20 వరకురాష్ట్ర వ్యాప్తంగా భూ భారతిచట్టంలో భాగంగా మిగిలిన అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్తుంది.ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తుందని మంత్రి తెలిపారు.

## 10 లక్షలకోట్ల అప్పులా!

బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనావైఫల్యం వల్లనే..

తెలంగాణను అభివృద్ధి చేసేది బిజెపియే..

ఆవిర్భావ దినోత్సవంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్ జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఉదయం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని బిజెపి అన్ని జిల్లాల్లో ఉత్సాహంగా, ఘనంగా జరుపుకుంటుందన్నారు. తెలంగాణ ప్రజలందరికీ బిజెపి తరఫున శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమం ప్రపంచ చరిత్రలో అహింసాయుతంగా సాగిన ప్రబలమైన పోరాటంగా గుర్తించదగ్గదని చెప్పారు. తెలంగాణ కోసం 1200 మందికిపైగా యువతులు, విద్యార్థులు ప్రాణత్యాగాలు చేశారని, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఢిల్లీ పార్లమెంట్ వరకు ఆందోళనలు కొనసాగినట్లు గుర్తుచేశారు. అన్ని పార్టీలకన్నా ముందుగా బిజెపి ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నదని, జెఎసిలో చేరిన ఏకైక జాతీయ పార్టీ బిజెపియేనని పేర్కొన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా బిజెపి పోరాడిందని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం దేశ పార్లమెంట్లో గళమెత్తిందని తెలిపారు. కానీ రాష్ట్రం ఏర్పడిన తరువాత కెసిఆర్ కుటుంబం మాత్రమే లాభపడిందని, ప్రజలకు మాత్రం ఆశించిన ఫలితాలు లభించలేదన్నారు. వేల కోట్ల రూపాయలు నీటి ప్రాజెక్టుల పేరిట దుర్వినియోగమయ్యాయని మండిపడ్డారు. ఉద్యమ కాలంలో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులపై పోలీసులు రబ్బరు బుల్లెట్లు, లాఠీలతో విరుచుకుపడినప్పుడు దేశ వ్యాప్తంగా బిజెపి ఎంపిలు తెలంగాణ యువతకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్ల తర్వాత ప్రజలు, మేధావులు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కెసిఆర్ హామీ ఇచ్చిన బంగారు తెలంగాణ సాధించలేదని, ఆయన కుటుంబం మాత్రం బంగారమైందని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలా నడిపారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. గతంలో సోనియాగాంధీ తెలంగాణ పాలిట దెయ్యం" అన్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి పదవి రాగానే ఆమెను దేవతగా పొగడటం ద్వంద్వ వైఖరిని చూపిస్తోందన్నారు. మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన తెలంగాణ ఈ రోజు రూ. 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని, ఇది టిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనల వల్లే అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండూ అవినీతి, కుటుంబ పార్టీలు, ప్రజలను మోసం చేసినవే అని విమర్శించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పున:నిర్మించాలంటే బిజెపినే ప్రత్యామ్నాయమని, ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నీతి, నిజాయితీతో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా, అభివృద్ధి చేస్తాం ఒట్టేసి చెబుతూ తెలంగాణ రాష్ట్రాన్ని నీతి, నిజాయితీతో, అంకితభావంతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఇది బిజెపి మాట నరేంద్ర మోడీ మాట అంటూ తెలిపారు. కెసిఆర్ కుటుంబ పాలన, బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల దోపిడీ పాలనకు తెరదించాలని, తెలంగాణలో బిజెపి జెండా ఎగరాలని ఆయన పిలుపునిచ్చారు.


## నీట్ పిజి-2025 పరీక్ష వాయిదా

15న జరపడంలేదన్న ఎన్‌ఇబి

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దేశ వ్యాప్తంగా ఈ నెల 15న జరగాల్సిన నీట్ పీజీ-2025 పరీక్షను వాయిదా వేస్తున్నట్లు నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ప్రకటించింది. నీట్ పీజీ-2025 నిర్వహణకు సంబంధించి సుప్రీంకోర్టు పిటిషన్ విచారణ సందర్భంగా ఇచ్చిన తీర్పు మేరకు ఈ నెల 15న నిర్వహించాల్సిన నీట్ పీజీ-2025 పరీక్షను వాయిదా వేస్తున్నట్టు తెలిపింది. సుప్రీం కోర్టు తీర్పు మేరకు పరీక్షను రెండు సెషన్‌లలో కాకుండా ఒకే సెషన్‌లో నిర్వహించాల్సి ఉన్నందున ఏర్పాట్లు చేయాల్సిన ఉన్నందున ఈ నెల 15న నిర్వహించాల్సిన పరీక్షను వాయిదా వేస్తున్నట్టు ఎన్‌ఈబి ప్రకటించింది.

నీట్ పీజీ-2025 పరీక్షను ఒకే షిఫ్ట్‌లో నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పూర్తి పారదర్శకత కొనసాగించబడుతుందని, సురక్షితమైన కేంద్రాలను గుర్తించనున్నట్టు తెలిపింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్షను నిర్వహించాల్సి వస్తే ఎక్కువ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని.. అందుకు తగ్గట్టుగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సి ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో పరీక్షను వాయిదా వేశామని.. తదుపరి పరీక్షను ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే ప్రకటిస్తామని ఎన్‌ఈబి ప్రకటించింది.

## ఒకరు చాలా 'మిస్ బిహేవ్' చేశారు



8 హైదరాబాద్ ఘటనపై మరో ఆరోపణ చేసిన మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ




సోమవారం రాజ్‌భవన్‌లో మిస్‌వరల్డ్ 2025 ఓపల్ సుచాతకు జ్ఞాపికను అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ. చిత్రంలో సిఎం రేవంత్ తదితరులు

## రాజ్‌భవన్‌కు 'మిస్ వరల్డ్' విజేతలు

తేనీటి విందులో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సిఎం రేవంత్, మంత్రులు, సిఎస్, డిజిపి, అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్2:** తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా మిస్ వరల్డ్ పోటీ విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం రాజ్‌భవన్‌లో తేనీటి విందు కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, మిస్ వరల్డ్2025 ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ, మొదటి రన్నరప్ హాస్సెట్ దెరేజె (ఇథియోపియా), రెండో రన్నరప్ మజ క్లాజ్డా (పోలండ్), మూడో రన్నరప్ ఆరెల్ల జోఅచ్చిమ్ (మార్టినిక్),అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, నిర్మాత దిల్ రాజు దంపతులు సహా పలువురు హాజరైయ్యారు.మిస్ వరల్డ్ ఓపల్ సుచాతశ్రీ,ఇతర కాంటినెంటల్ విజేతలకు గిరిజన సంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. గిరిజనులు తయారు చేసిన అటవీ ఆకులతో రూపొందించిన స్వాగత వేదిక వద్ద ఫోటోషూట్‌లో మిస్ వరల్డ్ విజేతలు పాల్గొన్నారు. అనంతరం మిస్ వరల్డ్ విజేతలకు సిఎం రేవంత్‌రెడ్డితో కలిసి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సన్మానం చేశారు. ఈ సందర్భంగా అందాల భామలు తమ తమ అనుభావాలను పంచుకున్నారు. తేనేటి విందు ప్రారంభానికి ముందు జాతీయగీతాలాపనలో ప్రముఖులంతా పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణను అందరూ ముక్తకంఠంతో ఆలపించారు. దీంతో రాజ్‌భవన్ వాతావరణం అంతా పండుగను తలపించింది. అతిథులకు రాజ్‌భవన్ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఓపల్ సుచాత, మిస్ వరల్డ్ 2025 తెలంగాణ రాష్ట్రఅవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ పీపుల్ చాలా బాగా రిసీవ్ చేసుకున్నారు. ఇక్కడి కల్చర్, ట్రెడిషన్ చాలా బాగుంది. తెలంగాణ అంటే ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ కలయికగా ఉంది. తెలంగాణ ఎప్పటికీ నా మనసులో ఉంటుందని తెలిపారు. అనంతరం జై తెలంగాణ జైహింద్ అని నినాదం చేశారు.



## 4 వేలకు చేరిన కొవిడ్ కేసులు

**న్యూఢిల్లీ, జూన్ 2:** దేశంలో కొవిడ్‌కేసులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3961 కేసులునమోదయినట్లు ఆరోగ్యశాఖ ప్రకటించింది. కొత్తగా 203 కేసులు సోమవారం నమోదయ్యాయని తెలిపింది. ఢిల్లీ, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మృతిచెందారు.కేరళలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయి. ఈ రాష్ట్రంలో 1435 కేసులు నమోదయినట్లు తేలింది. మహారాష్ట్రలో 506 గురికి కొవిడ్‌సోకింది. 67 ఏళ్ల వృద్ధుడు తీవ్రస్థాయి న్యుమోనియాతోను, 21 ఏళ్ల యువకుడు డయాబెటిక్ కీతోయాసిడోసిస్‌తోను చనిపోయినట్లు తేల్చారు. ఇక దేశ రాజధానిలో 483 మందికి కరోనాసోకింది. 60 >>6



సికిందరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న సిఎం రేవంత్



పెరేడ్ నిర్వహిస్తున్న పోలీసులు



పెరేడ్ నిర్వహిస్తున్న బ్లాక్ క్యాట్ కమాండోలు



వేడుకలకు హాజరైన అతిథులు

# దూసుకెళ్తున్న తెలంగాణ

>> పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉంటారని ఆశిస్తున్నామని చెప్పారు. సోమవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, మనందరం గర్వించదగిన రోజు ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా, స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నమని చెప్పారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని, డిసెంబర్ 7,2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయన్నారు. పదేళ్లలో జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉందని, ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలామన్నారు. నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్శిటీలకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్తను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నామని చెప్పారు. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించామని, పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. 8 నెలల్లో 25లక్షల,35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నామని, వరి ధాన్యానికి మద్ధతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా రాష్ట్రంలో సన్న ధాన్యం దిగుబడి భారీగా పెరిగింది. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూ హక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. యువతే మన భవిష్యత్తు, 16నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించామన్నారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి అమలు చేస్తున్నాం. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బులు లేకుండా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం విశ్వసించాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలల్లో విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్‌ను నియమించాం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, తొలి దశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టామన్నారు. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఇందుకోసం 27 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలను నిర్మిస్తున్నామన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాలలో 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. శాస్త్రీయంగా కులగణన నిర్వహించి బీసీల లెక్క 50.36 శాతంగా తేల్చామని, తెలంగాణ బాటలోనే కేంద్ర ప్రభుత్వం జనగణలో కులగణన చేపట్టేందుకు సిద్ధమైందన్నారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై మా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. రూ.22,500 కోట్లతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. పేదల ఆకలి తీర్చడమే కాదు, వారు ఆత్మగౌరవంతో జీవించేలా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించాం. సంక్షేమ పథకాల చరిత్రలో సన్న బియ్యం ఒక ట్రెండ్ సెట్టర్. తెలంగాణలో మూడు కోట్ల మంది సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారని పేర్కొన్నారు. దావోస్, సింగపూర్, జపాన్ లాంటి దేశాల్లో పర్యటించి ఇప్పటి వరకు 3 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం, ఐటీ దిగ్గజాలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, హెచ్.సీ.ఎల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద కంపెనీలు హైదరాబాద్‌లో తమ సంస్థలను విస్తరిస్తున్నాయన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఏఐ సిటీ, స్పోర్ట్స్ సిటీ, ఫార్మా సిటీలతో పాటు లైఫ్ సైన్సెస్, హెల్త్ సిటీలను ఏర్పాటు చేస్తాం. ఇందుకోసం ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణకు అన్ని అనుమతులు సాధించాం. అదిలాబాద్‌లో కూడా మరో విమానాశ్రయం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దాదాపు రూ.18 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాం. రీజనల్ రింగ్ రోడ్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు నిర్మించబోతున్నాం, రీజనల్ రైల్‌తో పాటు మెట్రో రైల్ విస్తరణ చేపడుతున్నాం. భవిష్యత్, అవసరా లకు అనుగుణంగా రూ.24వేల కోట్లతో మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లోపాల్గొన్నా రని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీలకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారని చెప్పారు. 2047 నాటికి భారత దేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుంది. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీ తీర్చిదిద్దడంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం, అందుకే తెలంగాణ రైజింగ్2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం, వచ్చే పదేళ్లలో తెలంగాణను 1ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించామని. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు.



న్యూఢిల్లీ రాజ్‌ఘాట్‌లోని మహాత్మా గాంధీ సమాధి వద్ద సోమవారం నివాళులర్పిస్తున్న పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా

## ఉమ్మడిపోరు

>> సహకారాన్ని విస్తరించే మార్గాలను అన్వేషించడానికి పెనా ఈ ఉదయం మూడు రోజుల భారతదేశ పర్యటనకు ఢిల్లీ చేరుకున్నారు. దక్షిణ అమెరికా దేశం అయిన పరాగ్వే దేశ అధ్యక్షుడి హోదాలో రెండోపర్యటన కాగా పెనా మొదటిసారి భారత్‌లోపర్యటిస్తున్నట్లు తెలిపారు. లాటిన్ అమెరికన్ ప్రాంతంలో భారతదేశానికి పరాగ్వే ఒక ముఖ్యమైన వాణిజ్య భాగస్వామి అని ఆటోమొబైల్ మరియు ఫార్మాస్యూటికల్స్ రంగాలలోని అనేక భారతీయ కంపెనీలు పరాగ్వేలో తమ ఉనికిని కలిగి ఉన్నాయని మోడీ గుర్తుచేసారు. డిజిటల్ టెక్నాలజీ, కీలకమైన ఖనిజాలు, శక్తి, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ, రైల్వేలు, అంతరిక్షం మరియు మొత్తం ఆర్థిక భాగస్వామ్యం వంటి రంగాలలో సహకారానికి కొత్త అవకాశాలను మేము చూస్తున్నామని మోడీ అన్నారు. దక్షిణ అమెరికా వాణిజ్య కూటమి మెర్కోసూర్‌తో న్యూఢిల్లీ యొక్క ప్రాధాన్యత వాణిజ్య ఒప్పందాన్ని కూడా ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ మరింత విస్తరించడానికి మనం కలిసి పని చేయవచ్చని ఆయన అన్నారు. మెర్కోసూర్ లేదా కామన్ మార్కెట్ ఆఫ్ ది సౌత్ అనేది అర్జెంటీనా, బ్రెజిల్, పరాగ్వే మరియు ఉరుగ్వేలతో కూడిన వాణిజ్య కూటమి. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి మార్గాలపై కూడా ఇద్దరు నాయకులు చర్చించారు.

## కుంగిన మేడిగడ్డ-17 మంది ఇరిగేషన్ అధికారులు, ఎల్ అండ్ టిపై క్రిమినల్ చర్యలు

### విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రభుత్వానికి నివేదిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్2:** మేడిగడ్డ కుంగుబాటుపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. బ్యారేజ్ కుంటుబాటుకు 57 మంది అధికారులను బాధ్యులుగా తేల్చింది. 33 మంది ఇంజనీర్లపై పెనాల్టీ వేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. నిర్మాణంలో నిర్లక్ష్యం వహించిన 17 మంది ఇరిగేషన్ అధికారులపై, ఎల్ అండ్ టి సంస్థపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పేర్కొంది. చర్యలకు ఆదేశించిన అధికారుల లిస్టులో పలువురు మాజీ ఈఎన్సీలు, ప్రస్తుత సీఈ, ఎస్ఈల పేర్లు ఉన్నాయి.

## 11న కాళేశ్వరం విచారణకు కెసిఆర్

>> న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పాటైన ఈ కమిషన్ కాళేశ్వరం నిర్మాణం, డిజైన్, నిర్వహణ, పే అండ్ ఎకౌంట్స్, క్వాలిటీ కంట్రోల్ ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నీటిపారుదల, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇలా ఎందరినో విచారించింది. ఇప్పుడు తాజాగా కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు నోటీసులు పంపింది. అలాగే కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగమైన కొండ పోచమ్మసాగర్ రిజర్వాయర్ నిర్మాణంలో అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఫిర్యాదుపై విజిలెన్స్ అండ్ ఎన్‌పోర్స్‌మెంట్ విచారణ ప్రక్రియను ప్రారంభించింది. విచారణలో భాగంగా ఈనెల 26 నుంచి వచ్చే నెల నాలుగో తేదీ వరకు విచారణకు రావాలని ఏకంగా 63 మంది ఇంజనీర్లను పిలిచింది. ఈ విచారణ ఎనిమిది రోజుల పాటు జరగనుండగా, రిజర్వాయర్ నిర్మాణ సమయంలో పని చేసిన ఏఈఈలు మొదలుకొని ఇంజనీర్ ఇన్ చీఫ్‌ల వరకు హాజరు కావాల్సి ఉంది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రామచంద్రాపురం యూనిట్ ఎస్పీ, నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్‌కు రెండు రోజుల క్రితం లేఖ రాశారు.

## కొవిడ్ కేసులు

>> ఏళ్ల మహిళ లాపరోటమికేర్‌లో ఉన్న సమయంలో చనిపోయింది. అలాగే 22 ఏళ్ల వమిల క్షవ్యాధికారక శ్వాసకోసవ్యాధుల ఇబ్బందులతో చనిపోయిందని వైద్యులు తెలిపారు. గుజరాత్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో వరుసగా 338 కేసులు, 331 కేసులునమోదయితే కర్ణాటకలో 253 కొవిడ్ పాజిటివ్ నిర్ధారణ కేసులున్నాయి. తమిళనాడులో 189 కేసులు నమోదయి ఇద్దరు చనిపోయారు. ఇక ఉతనతరప్రదేశ్‌లో 157 కేసులున్నాయి. పంజాబ్‌లో ఆరుకేసులతోపాటు 39 ఏళ్ల వ్యక్తి హెపటైటిస్ బితోపాటు ఊపిరితీసుకోవడం విఫలం అయి చనిపోయాడు. రాజస్థాన్‌లో 69 కేసులు, పుదుచ్చేరిలో 38, హర్యానాలో 28 కేసులు మోదయ్యాయి.

### వారం - వర్జ్యం

తేది : 03-06-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
అష్టమి రా.10.00
పూర్వఫల్గుణి రా.1.01
వర్జ్యం ఉ.8.59-10.46
దు.ఉ.8.12-9.04, 2) 11.52-12.44
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** భూముల క్రయవిక్రయాలలో లాభాలుపొందుతారు. ప్రముఖులతో పరిచయాలు.

**వృషభం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. వాహన సౌఖ్యం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. కోపతాపాలకు దూరంగావుండండి.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుంటుంది. రుణాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు.

**సింహం:** స్థిరాస్తి వివాదాలు, సోదరుల సాయంతో పరిష్కరించు కొంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కన్య :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది. వాహనాల విషయంలో మెలుకువ అవసరం.

**తుల :** ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహ కరంగా ఉంటుంది. వనులలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. శుభవార్తలు వింటారు.

**ధనుస్సు:** నూతన వస్తు, వస్త్రాలు, విలువైన ఆభరణాలు కొనుగోలుచేస్తారు. అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** పెట్టుబడులకు తగిన సమయం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ప్రయాణాలు.

**కుంభం:** సంతానం నాకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. వాహనాల కొనుగోలు.

**మీనం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఆనందం కలుగుతుంది. వస్తు, వస్త్రాల కొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



సోమవారం హైదరాబాద్‌లో సిఎంరేవంత్‌కు జ్ఞాపికను అందజేస్తున్న జపాన్‌లోని కితాక్యూషా సిటీ మేయర్ కజుహిసా టకేచీ. చిత్రంలో జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి తదితరులు

## తెలంగాణ, కితాక్యూషా పరస్పర సహకార ఒప్పందం

### కితాక్యూషా నగరం ఎకో టౌన్ మోడల్‌తో చాలా ప్రేరణ పొందా

### కితాక్యూషా సిటీ మేయర్‌తో సిఎం రేవంత్‌రెడ్డి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్2:** జపాన్‌లోని కితాక్యూషా సిటీ మేయర్ కజుహిసా టకేచీ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం ఐటీసీ కాకతీయలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ, కితాక్యూషా పరస్పర సహకార ఒప్పందం చేసుకున్నారు. కిటాక్యూషు ప్రతినిధుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా జపాన్ ప్రతినిధి బృందానికి స్వాగతం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు, రాష్ట్ర భవిష్యత్తు కోసం కొత్త ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడం ద్వారా రాష్ట్ర పురోగతిని ముందుకు తీసుకువెళుతున్నామని తెలిపారు. ఏప్రిల్‌లో నేను జపాన్‌ను సందర్శించినప్పుడు అక్కడి అభివృద్ధిని, మీ పనిని చూశాను. కిటాక్యూషు నగరం ఎకో టౌన్ మోడల్‌తో చాలా ప్రేరణ పొందాను అని చెప్పారు. మీర్చిన ప్రేరణతో తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్‌లో అలాంటి నమూనాను అభివృద్ధి చేయడం కోసం అనేక జపనీస్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలపై సంతకం చేసిందని చెప్పారు. తెలంగాణ ,కిటాక్యూషు మధ్య సహకార ఒప్పందం పై తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం రోజు సంతకం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఒప్పందం సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాలు, పట్టణ ఆవిష్కరణలలో సహకారానికి పునాది కానున్నదని చెప్పారు. మూసి నది అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్ట్ పైన మా దృష్టి ఉందని తెలిపారు. తెలంగాణ యువతకు నైపుణ్యం కల్పించడం కూడా మా ప్రధాన ప్రాధాన్యత అని చెప్పారు. మా విద్యార్థులు జపనీస్ భాష నేర్చుకోవాలనుకుంటున్నారు, జపాన్‌లో అవకాశాలను అన్వేషించాలనుకుంటున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి ,స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి ,ఎంపీలు చామల కిరణ్, అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి హాజరయ్యారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో గురుకుల విద్యార్థుల సత్తా

### ఎస్సీ గురుకులాల నుంచి 97 మంది అర్హత

### బిసి గురుకులాల నుంచి ఏడుగురికి ర్యాంక్‌లు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** సోమవారం ప్రకటించిన జెఇఇ అడ్వాన్స్‌డ్-2025 ఫలితాల్లో రాష్ట్రంలోని పలు గురుకులాల్లో చదివిన విద్యార్థులు తమ సత్తా చాటారు. ఎస్‌సి గురుకులాల్లో చదివిన విద్యార్థుల్లో 97 మంది డైరెక్ట్ ర్యాంకులు సాధించగా.. 132 మంది విద్యార్థులు ప్రిపరేటరీ ర్యాంకులు సాధించారు. బిసి గురుకులాల్లో చదివిన విద్యార్థులు ఏడుగురు ర్యాంక్‌లను సాధించారు. జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. దేశంలో ప్రతిష్మాత్మకంగా ఉన్న 23 ఐఐటీల్లో బీటెక్, బ్యాచిలర్ ఆఫ్ సైన్స్(బీఎస్), అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్‌డ్-2025 ఫలితాల్లో బిసి గురుకుల విద్యార్థులు ర్యాంకులు సాధించారు. ముగ్గురు అబ్బాయిలు, నలుగురు అమ్మాయిలు ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశానికి అర్హత సాధించారు. బిసి గురుకుల సిఓఇలో చదువుతున్న జి అరుణ్ 364వ ర్యాంక్, పి సంపత్ కుమార్ 1067వ ర్యాంక్, బి దిలీప్ 1870వ ర్యాంక్ సాధించారు. అలాగే టి చిత్ర 424వ ర్యాంక్, ఎం అఖిల 1205వ ర్యాంక్, ఎం సుజాత 1424వ ర్యాంక్, ఎం సాయిశ్రీ 3535వ ర్యాంకులు సాధించారు. మంచి మార్కులతో ఉన్నత విద్యాసంస్థలో సీటు సాధించిన విద్యార్థులను, నాణ్యమైన విద్యను అందించిన అధ్యాపక బృందాన్ని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, ఎంజేపీ సెక్రటరీ బడుగు సైదులు అభినందించారు.

**97 మంది ఎస్‌సి గురుకుల విద్యార్థులు..**

జెఇఇ అడ్వాన్స్-2025 ఫలితాల్లో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలకు చెందిన విద్యార్థులు 492 మంది పరీక్షకు హాజరు కాగా.. వారిలో అత్యంత ప్రతిభ కనబరిచిన 97 మంది డైరెక్ట్ ర్యాంకులు, అలాగే 132 మంది విద్యార్థులు ప్రిపరేటరీ ర్యాంకులు సాధించారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది విద్యార్థులు అధిక ర్యాంకులు సాధించారు. డైరెక్ట్ ర్యాంకులు గత ఏడాది 82 కాగా ఈ ఏడాది 97 మంది డైరెక్ట్ ర్యాంకులు సాధించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు ప్రోత్సాహకం మేరకు జెఇఇ మెయిన్‌లో క్వాలిఫై అయిన ప్రతిభ గల విద్యార్థులందరిని ప్రీమియర్ సిఓఈలకు తీసుకువచ్చి నిష్ణాతులైన అధ్యాపక బృందంచేత శిక్షణ ఇవ్వడం మూలాన ఈ ర్యాంకుల సాధన సాధ్యమైందని గురుకుల కార్యదర్శి డాక్టర్ విఎస్ అలగు వర్షిని తెలిపారు.

## తెలుగు విద్యార్థుల హవా

>> చేసుకోగా వారిలో 1,39,085 మంది పరీక్షకు హాజరైతే అందులో 44,974 మంది అర్హత సాధించారు. బాలికల్లో 43,413 మంది బాలికలు పరీక్షకు దరఖాస్తు చేసుకుంటే అందులో 41,337 మంది పరీక్షకు హాజరయ్యారు. అందులో 9404 మంది అర్హత సాధించారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఐఐటీ హైదరాబాద్ జోన్ విద్యార్థులు సత్తాచాటారు. కేటగిరీ వారి ర్యాంకుల్లో ఈడబ్ల్యూఎస్ ఆలిండియా టాపర్‌గా వంగాల అజయ్‌రెడ్డి, ఓబీసీ-ఎన్‌సీఎల్ ఆలిండియా టాపర్‌గా ధర్మాన జ్ఞాన రుత్విక్ సాయి నిలిచారు. ఐఐటీ ఢిల్లీ జోన్ విద్యార్థి రజిత్ గుప్తా 332 మార్కులతో ఆలిండియా టాపర్‌గా నిలిచాడు. ఐఐటీ ఖరగ్‌పూర్ జోన్ విద్యార్థి దేవదత్ మాఝ్జి 312 మార్కులతో ఆలిండియా మహిళా టాపర్‌గా నిలిచాడు. ఐఐటీ హైదరాబాద్ జోన్ విద్యార్థి అర్నవ్ సింగ్ 319 మార్కులతో ఆలిండియా 9వ ర్యాంకుతో పాటు హైదరాబాద్ జోన్ టాపర్‌గా నిలిచాడు. ఐఐటీ హైదరాబాద్ జోన్ విద్యార్థి వడ్లమూడి లోకేష్ 317 మార్కులలో ఆలిండియా 10వ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. అనిరుద్‌రెడ్డి ఆలిండియా 20వ ర్యాంక్‌ను, కే రసజ్ఞ హైదరాబాద్ జోన్ మహిళా టాపర్‌తోపాటు, ఆలిండియా 78వ ర్యాంకును సొంతం చేసుకుంది. ఐఐటీ హైదరాబాద్ జోన్ నుంచి రికార్డుస్థాయిలో విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. మొత్తం ఏడు జోన్లు ఉండగా, హైదరాబాద్ జోన్ నుంచి ఈ సారి రికార్డుస్థాయిలో 12,946 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. ఐఐటీ హైదరాబాద్ జోన్ పరిధిలో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలున్నాయి. అడ్వాన్స్‌డ్‌లో టాప్ 10, టాప్ 100లోను తెలుగు విద్యార్థులు సత్తాచాటారు. మిగతా జోన్లతో పోల్చితే మన దగ్గరి నుంచే టాప్ 500లో అత్యధికులు నిలిచారు. టాప్ 10లో ఐఐటీ హైదరాబాద్ జోన్ నుంచి ఇద్దరు విద్యార్థులున్నారు. టాప్ 100లో 23 మంది, టాప్ 200లో 57 మంది ఐఐటీ హైదరాబాద్ జోన్ విద్యార్థులున్నారు. టాప్ 300లో 78 మంది, టాప్ 400లో 116, టాప్ 500లో 136 మంది ఐఐటీ హైదరాబాద్ జోన్ విద్యార్థులున్నారు. జోన్ల వారీగా క్వాలిఫై అయినవారి వివరాలను పరిశీలిస్తే.. ఐఐటీ హైదరాబాద్ జోన్ 12,946మంది, ఐఐటీ ఢిల్లీ 11,370 మంది, ఐఐటీ బాంబే 11,226 మంది, ఐఐటీ రూర్కీ 5,454 మంది, ఐఐటీ ఖరగ్‌పూర్ 5,353 మంది, ఐఐటీ కాన్పూర్ 5,295 మంది, ఐఐటీ గుహవాటి 2,743 మంది ఉన్నారు. ఐఐటీలు, ఎన్ఐటీల్లోని సీట్ల భర్తీకి నిర్వహించే జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ (జోసా) కౌన్సెలింగ్ నేటి(మంగళవారం) నుంచి ప్రారంభంకానుంది. మొత్తం 6 విడుతల్లో సీట్లను భర్తీచేస్తారు. మంగళవారం నుంచే మొదటి విడుద ఆప్షన్లు ఎంచుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ నెల 14న మొదటి రౌండ్, 21న రెండో రౌండ్, 28న మూడో రౌండ్, జూలై 4న నాలుగో రౌండ్, జూలై 10న ఐదో రౌండ్ చివరిగా జూలై 16న ఫైనల్ రౌండ్ సీట్లను కేటాయిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఐఐటీల్లో 17,740 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక్ ఎన్ఐటీల్లో 24,229, ట్రిపుల్ ఐటీల్లో 8,546, గవర్నమెంట్ ఫండెండ్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్స్‌లో 9,402 చొప్పున సీట్లు అందుబాటులో ఉన్నాయి.

**ఆలిండియా టాప్-10 ర్యాంకర్ల వివరాలు..**

రజిత్ గుప్తా 332 మార్కులతో మొదటి ర్యాంక్ సాధించగా, 332 మార్కులతో సాక్షం జిందాల్ 2వ ర్యాంక్‌ను, 330 మార్కులతో మజీద్ ముజాహిద్ హుస్సేన్ 3వ ర్యాంక్, 327 మార్కులతో పార్థ్ మందర్ వార్తక్ 4వ ర్యాంక్, 324 మార్కులతో ఉజ్వల్ కేసరి 5వ ర్యాంక్, 321 మార్కులతో అక్షత్ కుమార్ చౌరాసియా 6వ ర్యాంక్, 321 మార్కులతో సాహిల్ ముఖేష్ దీనివీ 7వ ర్యాంక్, 319 మార్కులతో దేవేష్ పంకజ్ భయ్యా 8వ ర్యాంక్, 319 మార్కులతో అర్ణవ్ సింగ్ 9వ ర్యాంక్, 317 మార్కులతో వడ్లమూడి లోకేష్ 10వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు.

## డిజిపి కార్యాలయంసహా పోలీసు విభాగాల్లో ఘనంగా రాష్ట్రావతరణ దినోత్సవాలు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రావతరణ వేడుకలు పోలీసు శాఖలో ఘనంగా జరిగాయి. డిజిపి కార్యాలయం సహా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీసు విభాగాల్లో ఈ వేడుకలను ఆక్కడి అధికారులు నిర్వహించారు. డిజిపి కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన వేడుకలో సిఐడి ఐజి శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, గడచిన పదేళ్లుగా రాష్ట్రం సాధించిన విజయాలలో పోలీసు శాఖ పాత్ర కూడా వుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నేడు అద్భుత ప్రగతి సాధించి దూసుకు పోతోందని ఆయన తెలిపారు. శాంతి భద్రతల పరంగా తెలంగాణ పోలీసు దేశంలోనే మొదటి స్థానంలో వుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఏఐజి నాగరాజు సహా డిజిపి కార్యాలయ అధికారులు, పరిపాలనా సిబ్బంది పాల్గొన్నారు. ఎసిబి, ఫైర్ సర్వీస్, విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్, టిజిఎస్‌పి, పోలీసు అకా డమి, నిఘా విభాగాలలోనూ రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలోనూ ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా విభాగాల అధిపతులు జాతీయ పతాకాలను ఎగురవేసి రాష్ట్ర కీర్తిని విశదీకరించారు.

## పోరాటాలు, త్యాగాలతో ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తెలంగాణ ప్రజలు

### 10 యేళ్లలో వారి ఆశలు, ఆకాంక్షలు నేరవేరలేదు

### సిపిఐ జాతీయ కార్యదర్శులు కె.నారాయణ, అజీజ్ పాషా

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలు తమ అసాధారణ పోరాటాలు, త్యాగాలతో ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నారని.. కానీ రాష్ట్రం ఏర్పడిన 10 యేళ్ల కాలంలో వారి ఆశలు ఆకాంక్షలు నేరవేరలేదని సిపిఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రజల ఆకాంక్షలను నేరవేర్చుతామని హామి ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పూర్తి చేసి ఇచ్చిన మాటను నిల బెట్టుకోవాలని వారు సూ చించారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో సోమవారం రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ కె. నారాయణ జాతీయ జెండాను ఎగురవేయగా, సయ్యద్ అజీజ్ పాషా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎంఎల్‌ఏ పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియా శీలక పాత్ర పోషించినది కాకుండా తెలంగాణ రాష్ట్రం ఇవ్వాల్సిందేనని ఒకే మాటపై నిలబడిన ఏకైక జాతీయ పార్టీ సిపిఐ మాత్రమేనని నారాయణ గుర్తు చేశారు. మిగిలిన పార్టీలు ఇక్కడో మాటా అక్కడోమాట మాట్లాడయన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పేటెడ్ రైట్ మాత్రం మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకే దక్కుతుందని .. కాని ఆయన దానిని 10 యేళ్ల కాలంలో నిలబెట్టుకోలేక పోయ్యారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సమాగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మరింత కృషి చేయాలని సయ్యద్ అజీజ్ పాషా సూచించారు. తెలంగాణ అభివృద్ధి పథంలో ఉన్నప్పటికీ మరింత సమగ్రాభివృద్ధి జరగాల్సి ఉందన్నారు.

## డాక్టర్ కెకెఆర్ గౌతమ్ పూర్వ విద్యార్థికి ఆలిండియా 8వ ర్యాంక్

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** సోమవారం విడుదల అయిన జెఇఇ అడ్వాన్స్‌డ్- 2025 పోటీ పరీక్ష ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు వివిధ కేటగిరీలలో మొదటి 100లోపు 13 ర్యాంకులు సాధించారు. కొరికన రసజ్ఞ ఆలిండియా 8వ ర్యాంకు, ఎం మణిదీప్ వర్మ 21వ ర్యాంకు, ఎస్ నిర్మిత్ 29వ ర్యాంకు, సిహెచ్ చేతన్ 34వ ర్యాంకు, కె ధీరజ్ 37వ ర్యాంకు, ఎల్ చెర్విత 41వ ర్యాంకు, జి ప్రత్యూష 47వ ర్యాంకు, ఎన్ హేమంత్ అభిరామ్ 48వ ర్యాంకు. పివి శ్రీవినయ్ 50వ ర్యాంకుతో పాటు ఆలిండియా 54, 73, 78, 91 వంటి ర్యాంకులు 13 ర్యాంకులు సాధించారు. ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 78వ ర్యాంకు సాధించటం గమనార్హం. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలిపింది.

## ఎస్సీ గురుకుల కార్యదర్శిపై జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణిపై జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్ అయ్యింది. ఎస్సీ గురుకులాల్లో చదివే విద్యార్థుల పట్ల చేసిన వ్యాఖ్యలకు వెంటనే వివరణ ఇవ్వాలని ఎస్సీ గురుకులాల ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డీజీపీకి జాతీయ కమిషన్ నోటీసులు పంపింది. 15 రోజుల్లోగా వివరణ ఇవ్వకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. కాగా ఎస్సీ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి ఇటీవల సంక్షేమ గురుకులాల్లో చదివే విద్యార్థుల పట్ల చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. గురుకుల పాఠశాలల్లో చదివే పిల్లలు రూం క్లీన్ చేసుకోవడం, టాయిలెట్లు కడగటం చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. గురుకుల పిల్లలు పోష్ ఫ్యామిలీ నుండి రాలేదని, ఎవరొచ్చి చేస్తారని అన్నారు. వాళ్ల టేబుల్ మీదకు ఫుడ్ రాదు, రోటీలు చేయాల్సిందే అంటూ వ్యాఖ్యలు చేశారు.




ధర్నాలో నినాదాలు చేస్తున్న వివిధ గో సంఘాల నాయకులు

## గోవధ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలి

### వివిధ గోసంఘాల నేతల డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 2, ప్రభాతవార్త:** సంపూర్ణ గోవధ నిషేధిత చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలని వివిధ గోసంఘాల నేతలు డిమాండ్ చేశారు. బక్రీద్ సందర్భంగా జరుగుతున్న గోహత్యలకు నిరసనగా సోమవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో వివిధ గోసంఘాల నేతలు గో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు గో రక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కొన్నివేల గోవులు బక్రీద్‌కి బలయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గోవును మనం కాపాడుకుంటే గోమాత మనల్ని కాపాడుతుందని, దీనికై ప్రతి ఒక్కరూ కలసి రావాలని పిలుపునిచ్చారు. ధర్నా కార్యక్రమంలో యుగతులసి ఫౌండేషన్ ఛైర్మన్ కొలిశెట్టి శివకుమార్, టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు కుప్పా శ్రీనివాసప్రసాద్, కౌ ఫర్ ఫౌండేషన్ నాయకులు రితీష్, ఆది వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను ప్రపంచంలో అగ్రగామిగా నిలుపుతాం

### యువత భవిష్యత్తుకు గ్యారంటీ

### కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : మంత్రి శ్రీధర్‌బాబు




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు వాణిజ్య శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారని తెలిపారు. అందులో పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారని, ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టిందని వివరించారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జిపాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసిందని, ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుందన్నారు. సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి ృ తాండవిస్తుందని, అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారని, శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించిందని, మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. అందులో 150 బస్సులు ఇప్పటికే అందజేశామని తెలిపారు. ప్రసంగానికి ముందు మంత్రి శ్రీధర్ బాబు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబ సభ్యులను మంత్రి సన్మానించారు. కరీంనగర్ బాలభవన్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు మెడల్స్ ప్రదానం చేశారు. దివ్యాంగుల ఆర్థిక సాధికారతకు స్వయం ఉపాధి నిమిత్తం ఐదుగురికి రూ. 50 వేలు చొప్పున మంజూరు ఉత్తర్వులు అందజేశారు. మిషన్ వాత్సల్య పథకానికి సంబంధించిన చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం పలు శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ పనితీరును వివరించే స్టాళ్లను మంత్రి సందర్శించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి-జెఇఇ అడ్వాన్స్‌డ్-2025 ఫలితాల్లో నంబర్ వన్ శ్రీచైతన్య

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** యావత్ భారత దేశంలో విస్తరించిన శ్రీచైతన్య విద్యాసంస్థకు నేడు విడుదలైన ఐఐటి-జెఇఇ అడ్వాన్స్‌డ్ -2025 ఫలితాల్లో ఆలిండియా 1వ ర్యాంక్‌తో పాటు, ఓపెన్ కేటగిరిలో ఆవిండియా 3, 5, 6, 11 ర్యాంకులతో శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఆలిండియా 1వ ర్యాంక్ సాధించిన వంగాల అజయ్ రెడ్డి జనరల్-ఈడబ్ల్యూఎస్, జెఇఇ మెయిన్2025లో 300కి 300 మార్కులతో ఆలిండియా 1వ ర్యాంక్‌ను సాధించడం గమనార్హం. టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంతో దూసుకెళ్ళింది శ్రీచైతన్య. ఆలిండియా 1వ ర్యాంక్ డిజి రుత్విక్ సాయి(ఓబిసి), ఆలిండియా ఓపెన్ కేటగిరి 3వ ర్యాంక్ ఎంఏ జిద్దుసేన్, 5వ ర్యాంక్ ఉజ్వల్ కేసరి, 6వ ర్యాక్ అక్షత్ కుమార్ చౌరాసియా, 11వ ర్యాంక్ అర్నవ్ నిగమ్, 16వ ర్యాంక్ దేవదుత్త మజ్హి, 18వ ర్యాంక్ రుత్విక్ సాయి, 19వ ర్యాంక్ వంగాల అజయ్ రెడ్డి,




ఓపెన్ కేటగిరిలో టాప్10లోపు 3 ర్యాంకులతో పాటు, 20 లోపు 7 ర్యాంకులు, 50 లోపు 19 ర్యాంకులు, 100 లోపు 29 ర్యాంకులు సాధించారు.

ఈసారి కూడా ఐఐటీల్లో మొదటి వరుసతో పాటు మొత్తం సీట్లలోనూ అత్యధిక శాతం శ్రీచైతన్య విద్యార్థులదేనని ఈ సందర్భంగా విద్యాసంస్థల సిఈవో అకడమిక్ డైరెక్టర్ సుష్మ హర్షం వ్యక్తం చేశారు. దీనంతటికి కారణమైన దేశంలో నిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తూ... అనితరసాధ్యమైన ప్రోగ్రాములతో, మైక్రో షెడ్యూల్స్, ఆలిండియా టెస్ట్ సీరిస్ ప్రోగ్రాములతో మాత్రమే ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అందువల్లే ఐఐటి ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని సుష్మ అభినందించారు.

## ఆస్ట్రేలియాలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### ముఖ్యఅతిథిగా మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్




ఆస్ట్రేలియాలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో మాట్లాడుతున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్.

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** ఆస్ట్రేలియా, మెల్‌బోర్న్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. బీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిం చిన కెసిఆర్ పాలన గురించి సుదీర్ఘంగా వివ రించారు. 'నాడు తెలం గాణలో జరిపిన అభి వృద్ధి, రైతులకు మద్దతు గా అమలు చేసిన సంక్షే మ కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి నిరోధక చర్యలు, ప్రజలను నిరాశకు గురిచేస్తున్న పాలన కొనసాగుతోంది. రైతులు, యువత, ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతు న్నారు. ప్రజలు ఇప్పుడు కెసిఆర్ పాలన నాటి రోజులను గుర్తు చేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరుగులేని విజయం సాధించనుంది' అని ఆశాభావంగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో కెసిఆర్ పాత్ర అపారమైంది. ఆ తరువాత రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ దేశంలోనే ఒక నమూనా రాష్ట్రంగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం రాష్ట్రం తిరోగమన దిశలో పోతోంది. ప్రజలు దీనిని గమనిస్తున్నారని పేర్కొన్నారు.ఔ

బిఆర్ఎస్ సీనయర్ యువ నాయకుడు సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రానికి సహకరించాల్సిన సమయం ఇదేనని, వచ్చే ఎన్నికల్లో స్వదేశానికి వచ్చి బీఆర్ఎస్ విజయంలో భాగస్వాములు కావాలని కోరారు.

కార్యక్రమానికి ముందు మెల్‌బోర్న్ విమానాశ్రయంలో తలసాని శ్రీనివాస యాదవ్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ వేడుకల్లో వినయ్ సన్నీ బీఆర్ఎస్ నాయకులు ఉదయ్ సింహా రెడ్డి, సతీష్ పులిపాక, కత్తుల వినోద్, హర్ష, సాయికృష్ణ కల్వకుంట్ల, అశోక్ ఈగ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం

# నేటి నుంచి వారం రోజులపాటు నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై దాడులు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదాయానికి నష్టం తెచ్చి పెడుతున్న నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను అరికట్టడానికి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. గత నెలలో డ్రగ్స్, గంజాయిపై ప్రత్యేక దాడులునిర్వహించడంతో మంచి ఫలితాలు వచ్చాయి. ఇదే తీరులో ఈ నెల 3 నుంచి తెలంగాణలో వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగానాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌పై ప్రత్యేక దాడులు నిర్వహించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం అదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తెలంగాణ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్‌లు, అన్ని జిల్లాల్లో అసిస్టెంట్ కమిషనర్ల వద్ద పని చేసే ఎన్‌ఫోర్స్ టీమ్‌లు, జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్‌లతో పాటు ఎక్సైజ్ శాఖ పరంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ల సీఐలు సిబ్బంది కలిసి తెలంగాణలో గల్లీ నుంచి పట్టణాల వరకు జల్లెడ పట్టి నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ అమ్మకాలు సాగిస్తూన్న ముఠాలకు ముకుతాడు వేస్తామని, కట్టడి చేయడానికి అవసరమైన రోడ్‌మ్యాప్ తయారు చేసినట్లు డెరెక్టర్ పెర్కొన్నారు. ఢిల్లీ, గోవా, కర్ణాటక, హర్యా నాతోపాటు ఇతర ప్రాంతాల నుంచి తెలంగాణకు వచ్చే మద్యంపై ప్రత్యేక నిఘా పెట్టి పట్టుకుంటామని, విదేశాల నుంచి విమానాల్లో ఇన్‌లీగల్‌గా వచ్చె మద్యాన్ని పట్టుకుంటామని, రైళ్ల, బస్సుల్లో, ట్రాన్స్‌పోర్టుల ద్వారా తెలం గాణకు అక్రమంగా దిగుమతి అవుతున్న మద్యా న్ని పట్టుకోవడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయని ఆయన పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో మహిళలు

### 'అమ్మ పేరుతో మొక్క' పథకంలో 50 లక్షల మొక్కలు

### ఉమన్ ఫర్ ట్రీ పేరుతో పరిరక్షణ

**హైదరాబాద్,జూన్2,ప్రభాతవార్త :** పట్టణ కేంద్రాల్లో గ్రీనరీ పెంచడం, ఉష్ణోగ్రత తగ్గింపు, కాలుష్య నియంత్రణ, స్వయం సహాయక సంఘాల్లో మహిళల ఆదాయం పెంచడమే లక్ష్యంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాటిల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయించింది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)కు ఈ బాధ్యతలను అప్పగించారు. అమ్రుత్ 2.0, తెలంగాణ పట్టణ ఆర్థిక మోలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీయూఎఫ్ఐడీసీ) కలిసి చేపట్టిన పథకంలో భాగంగా అమ్రుత మిత్రల ద్వారా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాటిల్లో అమలు చేయ నున్నారు.

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించిన అమ్మ పేరిట ఒక మొక్క పథకంలో భాగంగా మొక్కలను నాటడం వాటిని పరిరక్షించే బాధ్యతను ఖీఉమెన్ ఫర్ ట్రీ పేరుతో అప్పగించడం, వీటి ద్వరా మహిళలకు ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని మెప్మా నిర్ణయిం చింది. అమ్రుత మిత్రల ఆధ్వర్యంలో రెండు దశలో 50లక్షల మొక్కలను నాటాలని నిర్ణయించారు. మొదటి దశ మే 21 నుంచి 23వ తేదీల్లో మున్సిపాలిటీ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు సంయుక్తంగా పార్కులు, చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులకు సంబంధించిన ప్రాంతాల్లో సర్వేలు నిర్వహించాలని మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు.

రెండో దశ జూన్ 5( జాతీయ పర్యావరణ దినోత్సవం)నుంచి ఆగస్టు 31 వరకు భారీ స్థాయిలో 50 లక్షలు మొక్కలు నాటాలని నిర్ణయించారు. అమ్మ పేరితో ఒక మొక్క పథకంలో భాగంగా మొక్కలను నాటడంతోపాటు వాటిని పరిరక్షించే బాధ్యతను మహిళలకు అప్పగించారు. ముఖ్యంగా ప్రభుత్వం నిర్ణ యించిన చెరువులు, కుంటలు, నాలాలు, కాలువలను కాపాడే కార్యక్రమంలో భాగంగానే ఆ ప్రాంతాల్లో భారీ ఎత్తున మొక్కలు నాటాలని నిర్ణయించారు. ఉమెన్ ఫర్ ట్రీ పేరుతో పరిరక్షించే బాధ్యతలను మహిళలకు అప్పగించారు. సీడీఎంఏ పరిధిలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో అమృత మిత్ర కార్యక్రమంలో భాగంగా పార్కుల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే ఈ పథకంలో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతోంది. దీంతోపాటు 50లక్షల మొక్కలు నాటే కార్యక్రమానికి కేంద్రం నుంచి వచ్చిన నిధులను తెలంగాణ పట్టణ ఆర్థిక మోలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీయూఎఫ్ఐడీసీ) ద్వారా ఖర్చు చేయనున్నారు.

## పర్యావరణ దినోత్సవంలో ఇంధన సామర్థ్యంపై దృష్టి

### రాష్ట్రానికి కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సూచన

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** రాబోయే ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఇంధన సామర్థ్య ప్రభావానికి ప్రాధాన్యతన ఇవ్వాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ తెలంగాణకు సూచించింది. ఇంధన పరిరక్షణ, పర్యావరణానికి జీవనశైలి యొక్క విస్తృత లక్ష్యాలపై దృష్టి సారించాలని తెలిపింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో తెలంగాణ ఇంధన శాఖ చేపట్టే కార్యక్రమాలను గూర్చి వివరించింది. విద్యుత్ వినియోగం మరియు ఖర్చులను గణనీయంగా తగ్గించే 5స్టార్ రేటెడ్ ఎనర్జీఎఫిషియంట్ ఉపకరణాలు వినియోగించేలా చూడాలని తెలిపింది. ముఖ్యంగా ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు, సీలింగ్ ఫ్యాన్‌ల వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించింది. ఇంధన సామర్థ్య డ్రైవ్‌లో భాగంగా వాణిజ్య మరియు నివాసాల్లో ఎయిర్ కండిషనర్ సెట్టింగ్‌లను 24 డిగ్రీలు లేదా అంతకంటే ఎక్కువ ఉండలా ప్రచారం చేయాలి. ప్రవర్తన ఆధారిత ఇంధన ఆదా పద్ధతులను ప్రోత్సహించాలి. సహజ కాంతి మరియు వెంటిలేషన్ వినియోగాన్ని పెంచడంతో పాటు, ఉపయోగంలో లేనప్పుడు లైట్లు మరియు ఉపకరణాలను ఆపివేయాలి. స్టార్ లేబులింగ్ ప్రోగ్రామ్ ద్వారా ధృవీకరించబడిన ఇంధన సమర్థవంతమైన ఉత్పత్తులను ఎంచుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించే డ్రైవ్‌లను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించింది. 5 స్టార్ ఉపకరణాలను ప్రోత్సహించడం వల్ల ఏటా అనేక బిలియన్ కెడబ్ల్యూహెచ్ (కిలోవాట్ పర్ అవర్) విద్యుత్ డిమాండ్ తగ్గుతుంది. ప్రవర్తనా మార్పులు, వాటి వినియోగం సమిష్టిగా మిషన్ లైఫ్ కింద అంచనా వేసిన 22.5 బిలియన్ కెడబ్ల్యూహెచ్ ఇంధన ఆదాకు దోహదపడుతుందని పేర్కొంది.

## లోపాల్ని ఎత్తిచూపి నిజాన్ని నిర్భయంగా చెప్పేవాడే నిజమైన కవి

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 2, ప్రభాతవార్త :** కవులు, రచయితల, సాహితీవేత్తలు ఏ పాలకుడి ముందు కూడా తలవంచకూడదని, పాలనతో లోపాలను, ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపిస్తూ నిజాన్ని నిర్భయంగా చెప్పేవాడే నిజమైన కవి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో నిర్వహించిన యువకెరటాల కవిసమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాకారమైన నేడు తెలంగాణజాతికి శుభదినం... పర్వదినం.. మరోసారి స్వాతంత్ర్యం వచ్చిన ఉత్సాహం మనలో ఉప్పొంగుతున్న శుభ సందర్భం... ఉద్యమ జ్ఞాపకాలను, ఉద్యమకారుల పోరాటం, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన సుదినం. తెలంగాణ బిడ్డలకు ధిక్కారం, మమకారాలు ఎలా ఉంటాయో రుచిచూపిన దినం.... తెలంగాణ తల్లి రూపశిల్పి బివిఆర్.చారి పుట్టినరోజూ నేడే కావడం ఆనందదాయ కమన్నారు. తెలంగాణ సంస్కృతి, సాహిత్యం వర్ధిల్లిన నేల.. కళల కాణాచి అని కవిత గుర్తుచేశారు. చిన్ననాటి నుండే పిల్లలు బతుకమ్మ పాటలు నేర్చుకుంటే బతుకమ్మ పండుగ, యువకవులు కవితలురాస్తే తెలంగాణ సాహిత్యం కలకాలం బతికే ఉంటాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమకాలంలో యువత ఆత్మబలిదానాలను కవులు తమ కవితల ద్వారా చెప్పారని తెలిపారు. అందుకే నేడు 35 యేళ్లలోపు యువకవులతో అన్ని భాషల్లో కవిత్వం రాయాలనే ఆకాంక్షతో ఈ యువకెరటాలు కవిసమ్మేళనం ఏర్పాటు చేసినట్లు విశదీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన యువకెరటాల కవిసమ్మేళనంలో పలువురు ఔత్సాహిక కవులు పాల్గొని తమ కవితాగానంతో ఆలోచింపజేసి ఎంతాగానో ఆకట్టుకుని ప్రశంసలందుకున్నారు.

## నన్ను సస్పెండ్ చేస్తే అందరి జాతకాలు బయటపెడతా: బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తనను బిజెపి అధిష్ఠానం సస్పెండ్ చేస్తే అందరి జాతకాలు బయటపెడతానంటూ ఆపార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయనకు నోటీసులు ఇవ్వాలని బిజెపి యోచిస్తున్నట్లు



ప్రచారం జరుగుతోంది. దీనిపై సోమవారం రాజాసింగ్ స్పందించారు. నోటీసులు కాదు, కావాలంటే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. సస్పెండ్ చేస్తే అందరి జాతకాలు బయటపెడతానని, ఎవరి వల్ల పార్టీకి నష్టం జరిగిందనేది ప్రజల ముందుంచుతానని అన్నారు. కాగా ఇటీవల కాలంలో బిజెపి రాష్ట్ర నాయకత్వంపై పెదవి విరుస్తూ వస్తున్న రాజాసింగ్..మరోసారి తన అసంతృప్తి వెళ్లగక్కడ గమనార్హం. ప్రధానంగా ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వర్క్ షాపుకు ఆయన దూరంగా ఉన్నారు. పలువురు నేతలు ఈ వర్క్‌షాపుకు దూరంగా ఉండగా, అందులో రాజాసింగ్ కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో రాజాసింగ్‌కు పార్టీ అధిష్ఠానం నోటీసులు ఇవ్వబోతుందనే వర్త మీడియాలో చక్కర్లు కొడుతోంది.

## తెలంగాణ తల్లి విగహ్రానికి వినతిపత్రం

### మాజీ సర్పంచ్‌ల జెఎసి

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ మాజీ సర్పంచ్‌ల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ సోమవారం తెలంగాణ తల్లికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పని చేసిన మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు మంజూరు కోసం అనేక మార్లు శాంతియుత గాంధేయ మార్గంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించినా నేటి వరకు సర్పంచుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయలేదన్నారు. పెండింగ్ బిల్లుల అంశంలో రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తూ పబ్బం గడుపుతున్న ప్రభుత్వానికి నిరసనగా తెలంగాణ ఆవిర్భవించిన రోజున తెలంగాణ తల్లి విగ్రహానికి, అమర జ్యోతికి, కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు పెండింగ్ బిల్లులు రాక అయోమయానికి గురవుతూ అనేకమంది సర్పంచుల కుటుంబాలు అప్పుల వారి వేధింపులతో చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు మంజూరు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాంపాక నాగయ్య సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య రవీందర్ జేఏసీ రాష్ట్ర కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించేలా చూడండి

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌కు ఎస్‌డబ్ల్యూయు విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** ఆర్‌టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించేలా చూడాలని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కి స్టాఫ్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి, వైస్ చైర్మన్ జి అబ్రహాం, అడిషినల్ జనరల్ ఎస్ సాయిరెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శి నగేష్ పటేల్, కల్చరల్ సెక్రటరీ విఎస్ గౌడ్ సోమవారం టిపిసిసి అధ్యక్షుడుని గాంధీ భవన్‌లో కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. సమస్యలను మహేష్ కుమార్ గౌడ్‌కి వివరించిన తర్వాత బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌తో ఫోన్‌లో మాట్లాడారు.

# కోటి రూపాయల పురస్కారం పొందిన 8 మంది ప్రముఖులు

## గద్దర్, గూడ అంజయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్న, అశోక్‌తేజ, జయరాజు, పాశం యాదగిరి, ఎక్కా యాదగిరిరావు; కాళోజీ సాహిత్య పురస్కారం-నలిమెల భాస్కర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 2:** డిసెంబర్ 9, 2024 నాడు సెక్రటేరియట్‌లో 'తెలంగాణ తల్లి' విగ్రహావిష్కరణ సందర్భంలో తెలంగాణ ప్రజాపోరాటానికి స్ఫూర్తిని అందించిన 9 మంది ప్రముఖులకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆ పురస్కారాలను సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో చెక్కు రూపంలో సిఎం అందించి వారి సేవలను కొనియాడారు. బహుభాషా సాహితీవేత్త నలిమెల భాస్కర్‌కు కాళోజీ సాహిత్య పురస్కారాన్ని సిఎం అందించారు. విదేశీ పర్యటనలో ఉన్న గోరెటి వెంకన్న తరఫున ఆయన కుమార్తె నగదు,పురస్కారాన్ని అందుకున్నారు. దివంగత గద్దర్,గూడ అంజయ్య తరపున వారి కుటుంబ సభ్యులు పురస్కారాన్ని అందుకున్నారు. 8 మంది ప్రముఖుల వివరాలు:

**గద్దర్:** ప్రజాయుద్ధనౌక గద్దర్‌గా ప్రసిద్ధి చెందిన ప్రజాపోరాట యోధుడు, అసలు పేరు గుమ్మడి విట్టల్‌రావు, కవి, గాయకుడిగా, కమ్యూనిస్ట్ విప్లవ కారుడిగా, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడిగా ప్రజలందరిలో చైతన్యం కలిగించారు. ఆయన రాసి పాడిన పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా... పోరు తెలంగాణమా పాట ఉద్యమ బావుటానై నిలిచింది .గద్దర్ 1949లో తెలంగాణలోని మెదక్ జిల్లాలోని తూప్రాన్‌లో జన్మించాడు. ఇంజనీరింగ్ చదువుతున్నప్పుడు, అతను దళిత పాంథర్స్, నక్సల్బరీ ఉద్యమం విప్లవాత్మక ఆలోచనలచే ప్రభావితమయ్యాడు. 2010 వరకు, గద్దర్ విప్లవ ఉద్యమంలో కొనసాగి, తరువాత తననుతాను అంబేద్కరైట్‌గా గుర్తించుకున్నాడు.

**గూడ అంజయ్య:** జానపద శైలిలో ప్రజా గీతాలను రచించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊతంగా నిలిచిన గేయ కవి.1955లో ఆదిలాబాద్ జిల్లా, దండేపల్లి మండలం, లింగాపురం గ్రామంలో అంజయ్య జన్మించాడు. నలభై ఏళ్ల కవిగా, రచయితగా ఎన్నో కథలు,పాటలు రాసిన అంజయ్య రచనలలో ఊరు మనదిరా పాట 16 భాషలలో అనువాదమైంది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆయన రాసిన అయ్యోనివా... అవ్వోనివా అంటూ వలస పాలకులను ప్రశ్నిస్తూ... ఉస్మానియా క్యాంపస్‌లో ఉదయించిన కిరణమా అంటూ యువతలో పోరాట స్ఫూర్తిని నింపారు. ఆయన పొలిమేర (నవల)ను, దళిత కథలు పేరిట (కథా సంపుటి)ని ప్రచురించారు. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు, రాజిగా ఓరి రాజిగా, ఇగ ఎగబడుదాంరో ఎములాడ రాజన్న, లచ్చులో లచ్చన్న.. ఈ లుచ్చాగాళ్ళ రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయే, తెలంగాణ గట్టుమీద సందమామయ్యో వంటి పాటలు తెలంగాణ ప్రజలను ఉద్యమం వైపు ఉత్తేజపరిచాయి.

**అందెశ్రీ:** అందెశ్రీ జూలై 18, 1961 లో వరంగల్ జిల్లా, జనగాం వద్ద గల రేబర్తి (మద్దూర్ మండలం) అనే గ్రామంలో జన్మించారు. ఈయన అసలు పేరు అందె ఎల్లయ్య. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందారు.

తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతం రచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈయన పాటలు ప్రసిద్ధం. తెలంగాణ, ప్రకృతి లాంటి అంశాలపై ఈయన గేయరచన చేసారు. ఈయన ఆశు కవిత్వం చెప్పటంలో దిట్ట. 2006లో గంగ సినిమాకు గానూ నంది పురస్కారాన్ని అందుకున్నారు. పల్లెనీకు వందనములమ్మో, మాయమై పోతున్నడమ్మో మనిషన్నవాడు మొదలగునవి ప్రసిద్ధమైనవి.

**గోరటి వెంకన్న:** గోరటి వెంకన్న ప్రముఖ ప్రజా వాగ్గేయకారుడు. పల్లె ప్రజలు, ప్రకృతి ఆయన పాటలకు మూలాధారాలు. వల్లంకి తాళం పుస్తకానికి 2021లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్నాడు. గోరటి వెంకన్న 1963లో నాగర్‌కర్నూల్ జిల్లా, గౌరారం (తెల్కపల్లి)లో ఆయన జన్మించాడు. రైతుల సమస్యలపై పాటలు రాస్తున్న సమయంలో 1984 లో ఆయన రాసిన నీ పాట ఏమాయెరో నీ మాట ఏమాయరో అనే పాట చాలా పేరు సాధించిపెట్టింది. ఆయనను చిన్నతనంలో వెంకటరెడ్డి మాస్టారు ప్రోత్సాహంతో కమ్యూనిస్ట్ ఉద్యమాల్లో పాలుపంచుకోసాగాడు. అదే ప్రభావంతో అనేక పాటలు రాశాడు. అలా ఆయన రాసిన పాటలు జన నాట్యమండలి వాళ్ళు సభల్లో పాడేవారు.జై భోలో జై భోలో అమరవీరులకు జై భోలో అనే పాట, అలాగే 'కుబుసం' సినిమా కోసం ఆయన రాసిన పల్లె కన్నీరు పెడుతోంది అనే పాట, పూసిన పున్నమి వెన్నెలలోన తెలంగాణ వీణ పాటలు ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టాయి.

**సుద్దాల అశోక్ తేజ:** సుద్దాల అశోక్ తేజ 1960, మే 16 న యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండలం, సుద్దాల గ్రామంలో జన్మించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రముఖుడైన సుద్దాల హన్మంతు వార సత్వాన్ని పుణికి పుచ్చుకున్న అశోక్ తేజ, సినీరంగం వైపు దృష్టి మళ్లించారు. సుమారు 2,000కిపైగా సినిమాల్లో 3,000 పైచిలుకు పాటలు రాశారు. 2003లో వచ్చిన ఠాగూర్ సినిమాలోని నేను సైతం పాటకు 2014లో జాతీయ గీతరచయిత అవార్డును గెలుచుకున్నాడు. అశోక్‌తేజ ఉపాధ్యాయుడిగా కెరీర్ ప్రారంభించి, సినీగీత రచయితగా ప్రఖ్యాతి సాధించారు. ఇటీవలే శ్రీ శూద్ర గంగా పేరిట వచనరూప కావ్యాన్ని రచించారు.

**జయరాజు:** జయరాజు మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, గుమ్మనూర్‌లో జన్మించాడు. జయరాజు చదువంతా ఖమ్మం జిల్లా బయ్యారం మండలం గంధంపల్లిలో సాగింది. మహబూబాబాద్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చేస్తూ మధ్యలోనే ఆపి, కొత్తగూడెంలో ఐటీఐ పూర్తి చేశారు. డిగ్రీ పూర్తి చేయకముందే జయరాజు సింగరేణిలో ఫిట్టర్ గా ఉద్యోగంలో చేరారు. సింగరేణి కార్మికుల సమస్యలపై ఎన్నోసార్లు జైలుకు వెళ్ళారు. జయరాజు కవి, పాటల రచయిత, గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు. తెలంగాణ ప్రభుత్వం నుండి రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారాన్ని, 2023లో కాళోజీ సాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు. జయరాజ్ ప్రకృతి మీద 122 కథలు, గేయాలతో రాసిన అవని పుస్తకం హిందీ, ఇంగ్లీష్, కన్నడ సహా అనేక భాషల్లోకి అనువాదమై విస్తృత ప్రాచుర్యం పొందింది. వారు రాసిన పాటలలో వానమ్మ వానమ్మా.. వానమ్మ.. ఒకసారైన వచ్చిపోవే.. వానమ్మ.. ప్రసిద్ధిచెందినది.

**పాశం యాదగిరి:** తెలుగు పత్రికా రంగంలో పేరెన్నిక గన్న జర్నలిస్టు, మేధావి, సామాజిక తాత్వికుడు. హైదరాబాద్‌గౌలిగూడలో 1952 సంవత్సరం మార్చి 15న జన్మించారు. రాజకీయ విశ్లేషకుడిగా, పత్రికాధిపతిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రత్యేక ముద్ర ఆయనది.

**ఎక్కా యాదగిరిరావు:** ఎక్కా యాదగిరిరావు అంతర్జాతీయ ఖ్యాతి గడించిన శిల్పి, చిత్రకారుడు. హైదరాబాద్ పాత బస్తీ లోని అలియాబాద్‌లో జన్మించారు. తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం శిల్పి, పద్మశ్రీ అవార్డు గ్రహీత.భారతీయ శిల్పకళను పరిశోధించి లోహ మిథున శిల్పాన్ని రూపొందించారు. మిథున శిల్పం యాదగిరిరావుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అమితమైన గుర్తింపును తీసుకొచ్చింది.

**కాళోజీ సాహిత్య పురస్కారం పొందిన నలిమెల భాస్కర్:** నలిమెల భాస్కర్ కవి, రచయిత, అనువాదకుడు, బహుభాషావేత్త, వ్యాసకర్త, తెలంగాణ భాషపై పరిశోధన చేసిన భాషానిపుణుడు. 1956 ఏప్రిల్ 1న రాజన్న సిరిసిల్ల జిల్లా, యల్లారెడ్డిపేట్ మండలం, నారాయణపూర్‌లో జన్మించాడు. తెలుగు, కన్నడ, తమిళ, మళయాళ సామెతలపై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఫిల్ చేశారు. తెలుగు, మళయాళ కుటుంబ సామెతలపై పరిశోధన చేసి అదే విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. వారికి తెలుగు, హిందీ, ఆంగ్లం, తమిళం,కన్నడం, మలయాళం, బెంగాలీ, అస్సామీ, ఒరియా, గుజరాతీ, పంజాబీ, ఉర్దూ, సంస్కృతం, మరాఠీ లు 14 భాషల్లో పట్టుంది.

తెలంగాణ పదకోశాన్ని రూపొందించడమే కాకుండా పలు భారతీయ భాషల కథలను తెలుగులోకి అనువదించాడు. అద్దంలో గాంధారి, మట్టిముత్యాలు, సుద్దముక్క వంటి 17 ప్రచురించారు. 2013 సంవత్సరానికి గాను అనువాద సాహిత్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందారు.

# పేదలకు రేషన్ ద్వారా సన్నబియ్యం

### జిల్లాలో నూతనంగా 5,298 కుటుంబాలకు రేషన్‌కార్డులు జారీ

### భూభారతి చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

### రాష్ట్ర అవతరణ దినోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి



**ఖమ్మం, జూన్ 2, ప్రభాతవార్త :** పేదల సంక్షేమం, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన అందిస్తున్నామని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర అవ తరణ దినోత్సవ వేడు కలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం ముఖ్య అతిథి అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో పోలీసు గౌరవవందనం స్వీక రించి జాతీయ పతాకా విష్కరణ చేసి తన సందే శాన్ని ప్రజలకు తెలియ జేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని, భారత దేశంలోనే, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ, పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరి పాలన లక్ష్యాలుగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ రూపొందించా మన్నారు.

ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసిందని అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసి, గ్రూప్ పరీక్షలు విజయ వంతంగా నిర్వహించామని, నిరుద్యోగ యువతకు భవిష్యత్తుపై ఆశలను కల్పిస్తూ ఏడాది కాలంలోనే 55 వేలకు పైగా ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసి నియామక పత్రాలను అందజేశామని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణహిత ఇంధనాన్ని అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను రూపొందించిందని, ఇందులో భాగంగా 2030 నాటికి 20 వేల మెగావాట్ల సామర్థం కలిగిన పునరుత్పాదక ఇంధన వనరుల ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందనీ, దీని ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 167 కోట్ల 89 లక్షల రూపాయలు ఆదా అయ్యాయని అన్నారు. నానాటికి పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల భారం మహిళలపై పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదనీ, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 42 వేల 146 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడిపై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 26 కోట్ల 30 లక్షల రూపాయలు సబ్సిడీ సొమ్ము జమ చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన అథ్లెటిక్ చాంపియన్‌షిప్ స్వర్ణపతక విజేత నందిని



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 2:** ఏషియన్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ స్వర్ణపతక విజేత అగసర నందిని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రతిష్ఠను విశ్వవేదికపై చాటిచెప్పిన అగసర నందినిని సిఎం అభినందించారు.

## టి.నాబ్‌కు పట్టుబడ్డ నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్

### రూ.1.25 కోట్ల కొకైన్, ఎక్స్‌టసి పిల్స్ జప్తు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ యాంటీ నార్కొటిర్ బ్యూరో మరో నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్‌ను పట్టుకుంది. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి కోటీ 25 లక్షల రూపాయల విలువచేసే కొకైన్‌తో పాటు ఎక్స్‌టసి పిల్స్ జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టి. నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా సోమవారం మీడియాకు వెల్లడించారు. నైజీరియాలోని బుక్నూర్ ఎజిబో ప్రాంతానికి చెందిన ఎమాన్యూల్ బెడియాకో అలియాస్ మ్యాక్స్‌వెల్ ఊరఫ్ మాక్స్ (34) 13 ఏళ్లుగా భారత్‌కు మెడికల్ వీసాపై రాకపోకలు సాగిస్తూ తప్పుడు పత్రాలతో వుంటూ డ్రగ్స్ దందాలు సాగిస్తున్నాడు. బీద కుటుంబానికి చెందిన ఇతను కు టుంబ పోషణకు చిన్నాచితక పనులు చేస్తున్న క్రమంలో భారత్‌లో వుంటూ డ్రగ్స్ దందాలు సాగిస్తున్న రోమి అనే నైజీరియన్ సలహా మేరకు 2013లో భార త్‌కు తప్పుడు పత్రాలతో మెడికల్ వీసాపై వచ్చి ఈ దందాలో దిగాడు. అప్పటి నుంచి 2022 వరకు భారత్‌లో వుంటూ ఈ దందాలో ఆరి తేరాడు. ఇతని అ సలు పేరు ఓమిసి ఎసోమిచి కెన్నెత్. 2022 జూలైలో నైజీరియా వెళ్లిపోయిన ఇతను తిరిగి 2023 డిసెంబర్‌లో మెడికల్ వీసాపై మళ్ల భారత్‌కు వచ్చి బెంగళూరులో వైద్యం పేరిట వుంటున్నానని అబద్ధం చెబుతూ గోవాలో స్థావరం ఏర్పాటు చేసుకున్నాడు. 2024 జూలై వరకు భారత్‌లో వున్న ఇతను ఆ తరువాత నైజీరియాకు వెళ్లి తిరిగి ఈ ఏడాది జనవరిలో భారత్‌కు వచ్చాడు. తన దేశానికి చెందిన రోమీ సహకారంతో మాక్స్‌వెల్, ఊరఫ్ మాక్స్ పేరుతో ఇతను దందాలు సాగిస్తున్నాడు. ఈ కేసులో ఇతని సహచరులు మరో ఇద్దరు నైజీరియాకు చెందిన వారు పరారీలో వున్నారు. వీరి కోసం గాలిస్తున్నారు. కాగా మాదకద్రవ్యాల గురించి సమాచారం వుంటే 8712671111కు ఫోన్ చేయాలని టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా కోరారు. ఈ నేరగాడిని పట్టుకున్న బృందాన్ని ఆయన అభినందించారు.



## అసెంబ్లీలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

### పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో జాతీయ జెండాను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆవిష్కరించారు. ముందుగా బిఆర్ అంబేడ్కర్, జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలకు స్పీకర్ ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శాసనమండలి ఆవరణలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు విజయశాంతి, అద్దంకి దయాకర్,అమీర్ అలీఖాన్,అంజిరెడ్డి,దయానంద్, టి.రవీందర్‌రావు, వాణిదేవి, అసెంబ్లీ కార్యదర్శి డా.వి.నరసింహాచార్యులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రిని డిల్లీలో పొగిడి గల్లీలో విమర్శిస్తున్న సిఎం: ఎంపి ఈటల

**హైదరాబాద్,జూన్ 2,ప్రభాతవార్త :** రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోడీని పెద్దన్నగా పొగడ్తలో ముంచేసి, గల్లీకి వచ్చి తరువాత అడ్డగోలు విమర్శలు చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆశలను, బీఆర్ఎస్, కాంగ్రెస వమ్ము చేశాయని, తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రం ధనిక రాష్ట్రంగా మారడం తథ్యమన్నారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ తాను మాజీ మంత్రి హరీశ్ రావును కలిసినట్లు కాంగ్రెస్ చేసిన విమర్శలు సరికావని, ఆయనను కలివాల్సిన అవసరం లేదని కొట్టి పారేశారు. గత పాలనలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి చేసిందని విమర్శలు చేసే కాంగ్రెస్ నేతలు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



## తెలంగాణ భవన్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 2:** బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావుతో కలిసి మండలిలో విపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు పార్టీ కార్యలయ ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ వాణీ దేవి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, పార్టీ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పొన్నాల లక్ష్మయ్య, ఎర్రోళ్ల శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఆరు దశాబ్దాల నిరీక్షణ

### నిరీక్షణకు తెరదించింది కాంగ్రెస్ పార్టీ

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

### గాంధీభవన్‌లో 12వ ఆవిర్భావ దినోత్సవాలు



**హైదరాబాద్ జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్‌లో ఘనంగా వేడుకలు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సేవాదల్ చైర్మన్ జితేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపి అనిల్ యాదవ్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, అమీర్ అలీఖాన్, బలమూరి వెంకట్, వర్కింగ్ ప్రెసిడెంట్ గీతారెడ్డి, మాజీ ఎంపిలు అంజన్ కుమార్ యాదవ్, వి.హనుమంతరావు, డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్‌లు నూతి శ్రీకాంత్, మెట్టు సాయి కుమార్, అజ్మత్, కొత్వాల్, తహర్ బీన్ అహ్మదాని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఆరు దశాబ్దాల నిరీక్షణకు తెరదించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎన్నో ప్రాణత్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఇందిరమ్మ ఆశయాలకు న్యాయం జరిగింది తెలంగాణ ద్వారానే అన్నారు. పునర్నిర్మాణ దిశగా కాంగ్రెస్ పాలన సాగుతుందన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల ఆర్థిక విధ్వంసాన్ని అధిగమిస్తూ సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమం బాటలో తెలంగాణ సాగుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం, రెండు కళ్ల సిద్ధాంతంతో పాలన సాగుతుందన్నారు. సామాజిక న్యాయం - కాంగ్రెస్ సంకల్పం అన్నారు. శాస్త్రీయ కులగణన, బిసిలకు 42 రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణతో దేశానికే మార్గదర్శకం అన్నారు. దేశవ్యాప్తంగా కుల సర్వే జరగాలన్న రాహుల్ గాంధీ ఆకాంక్ష అన్నారు.

ఒక్క యేడాదిలోనే 65,000 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాజీవ్ యువ వికాస్ ద్వారా 5 లక్షల యువతకు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. మహిళా సాధికారత దిశగా మహాలక్ష్మి పథకం ప్రారంభించుకున్నామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు - 50 లక్షల కుటుంబాలకు లబ్ధి జరుగుతుందన్నారు. రూ.500 గ్యాస్ సబ్సిడీ - 40 లక్షల కుటుంబాలకు అందుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం రూ. 21,000 కోట్ల రుణమాఫీతో 25 లక్షల రైతులకు, రూ.500 వరి బోనస్‌తో సన్న బియ్యం ఉత్పత్తి పెరిగిందన్నారు.

# ఒకరు చాలా 'మిస్‌బిహేవ్' చేశారు

### హైదరాబాద్ ఘటనపై మరో ఆరోపణ చేసిన మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో జరిగిన మిస్ వరల్డ్ పోటీలు ముగిసినా ఈ పోటీలపై మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలు వివాదం ఆగడం లేదు. తనను వేశ్యగా చూశారని పురుష స్పాన్సర్లతో కలివిడిగా వుండాలని నిర్వాహకులు తనపై ఒత్తిడి చేసినట్లు ఈ పోటీల నుంచి అర్థాంతర ంగా వైదొలగి లండన్ వెళ్లిపోయాక అక్కడ ఆరోపణలు చేయడం తెలిసిందే. మ్యాగీ ఆరోపణలను మిస్ వరల్డ్ నిర్వాహకులు ఖండించగా దీనిపై సర్కారు నియమించిన ఉన్నతాధికారుల కమిటీ కూడా అవాస్తవమని తేల్చడం విదితమే. దీనిపై పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్ మీడియాకు వివరాలు వెల్ల డిస్తూ మ్యాగీ ఆరోపణలు నిరాధారమని, ఆమె కావాలనే తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ట దిగజార్చే విధంగా మాట్లాడిందని తెలిపారు.

మ్యాగీ ఆరోపణలపై ప్రతిపక్షా ల నుంచి సర్కారుపై తీవ్ర ఆరోపణలు రాగా వీటిని ప్రభుత్వం ఖండించింది. ఈ నేపథ్యంలోనే మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా సాగి గురువారం నాడు ఘ నంగా ముగిశాయి. దీని తరువాత ఈ పోటీలకు హాజరైన ఆయా దేశాల అందగత్తెల్లో కొందరు మినహా మిగతా అందరు తమ తమ దేశాలకు వెళ్లి పోయారు. అ యితే అనూహ్యంగా ఆదివారం నాడు మిల్లా మ్యాగీ లండన్‌లో మరోసారి మిస్ వరల్డ్ పోటీలపై సంచలన ఆరోపణలు చేశారు.

ఈ పోటీలో తాను పాల్గొన్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి తన వద్దకు వచ్చి తాను లండన్ లేదా ఇంగ్లండ్ వచ్చినపుడు తనతో ఏకాంతంగా గడపాలని బలవంత పెట్టాడని ఆమె ఆరోపించారు. ఈ విషయం నిజమని కూడా ఆమె తాజాగా వెల్లడించారు. ఇంతకు ముందు తాను చేసిన ఆరోపణలపై విచారణ జరపకుండానే తనపై అబాండాలు వేశారని, ఈ క్రమంలోనే తాను ఎదుర్కొన్న అసలు ఇబ్బందులను వెల్లడిస్తున్నానని ఆమె తెలిపారు. మిస్ వరల్డ్ చీఫ్ జూలియా మోర్లీ తన గురించి అవాస్తవాలు చెప్పడం బాధ కలిగించిందని మ్యాగి తెలిపారు. కాగా మ్యాగీ తాజా ఆరోపణలపై సర్కారు ఎలా స్పందిస్తుందో చూడాల్సి వుంది.

జెఇఇ అడ్వాన్స్‌డ్-2025 ఫలితాల్లో

# ఆలిండియా టాప్ 10లో 5 ర్యాంక్‌లతో నారాయణ డామినేషన్!




**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** సోమవారం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్‌డ్-2025 ఫలితాలలో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తాచాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో మాజిద్ హుస్సేన్ 3వ ర్యాంక్, పార్థ్ మందర్ వార్తక్ 4వ ర్యాంకు, అక్షత్ చౌరాసియా 6వ ర్యాంక్, సాహిల్ డియో 7వ ర్యాంక్, వడ్లమూడి లోకేష్ 10వ ర్యాంక్‌తో టాప్ 10 ర్యాంకుల్లో 5 ర్యాంకులు నారాయణ కైవశం. 17, 20, 21, 22, 23, 27, 29, 30, 31, 34, 37, 38, 40, 43, 44, 46, 49, 50, 51, 52, 53, 54, 56, 57, 58, 63, 64, 73, 76, 77, 80, 82, 83, 85, 87, 88, 91, 98 2 5 100 43 విద్యార్థులు కైవసం చేసుకున్నారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి సింధూరనారాయణ పి శరణినారాయణ తెలిపారు. ఆలిండియా అన్ని కేటగిరీల్లో ఇప్పటి వరకు అందిన

### టాప్ 10లో 3, 4, 6, 7, 10 వంటి 5 ర్యాంకులతో ఏకఛత్రాధిపత్యం!

సమాచారం మేరకు 1, 2, 2, 2, 4, 5, 7, 8, 10, 10 వంటి 10లోపు 10 ర్యాంకులు, 50 లోపు 42 ర్యాంకులు, 100 లోపు 75 ర్యాంకులను కైవసం చేసుకుని ఐఐటి ఆశయాలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని, సాటిరారని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా దాదాపు 180000 మందికి పైగా విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షా ఫలితాల్లో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి సింధూర నారాయణ మాట్లాడుతూ అనితరసాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్లు, మైక్రో షెడ్యూల్, బెస్ట్ స్టడీ మెటీరియల్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, టాప్ ఫ్యాకల్టీతోనే ఇంతటి ఘనవిజయానికి కారణాలని తెలిపారు. 8 వ తరగతి నుండే జెఈఈకి అవసరమైన శిక్షణ అందించటంతోపాటు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. పరీక్షల్లో ఎలాంటి క్లిష్టమైన ప్రశ్నలు వచ్చిన తక్కువ సమయంలో సరైన సమాధానం గుర్తించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ ఎన్‌లెర్న్ యాప్ ద్వారా ఛాప్టర్ వైజ్ ప్రాక్టీస్ టెస్టులు ఆన్‌లైన్ మాక్ టెస్టులు నిర్వహించటం వల్లనే నారాయణ విద్యార్థులు ఇంతటి ప్రతిభా పాతవాలను ప్రదర్శించగలిగారని తెలిపారు. ఈ విధానాల వల్లే తెలుగు రాష్ట్రాల నుండి అత్యధిక విద్యార్థులు, జాతీయస్థాయిలో నారాయణ నుండి ఎక్కువ మంది విద్యార్థులు ఐఐటిల్లోకి ప్రవేశిస్తున్నట్లు పేర్కొన్నారు. టాప్ ర్యాంకులు సాధించిన వారికి అత్యధిక సంఖ్యలో నారాయణ స్కూల్లో చదివిన విద్యార్థులే ఉన్నారన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పునీత్ కొత్తప అభినందనలు తెలియజేశారు..

# వరదలతో మణిపూర్ అతలాకుతలం

## అసోంలోనూ బీభత్సం

### 34 మంది మృతి, సహాయ శిబిరాలకు వేలాది ప్రజానీకం


మణిపూర్‌లో వరద బీభత్స దృశ్యం

**ఇంపాల్, జూన్ 2:** మణిపూర్‌లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇప్పటివరకూ 19 వేల మందిపై ఈ వరదలు తీవ్ర ప్రభావం చూపించాయి. నదుల గట్లకు గండ్లు పడ్డాయి. మొత్తం 3365 ఇళ్లు ధ్వంసం అయ్యాయి. 19,811 మంది వరదలకు దెబ్బతిన్నారు గడచిన నాలుగురోజులుగా మణిపూర్‌ను వరదలు, భారీ వర్షాలు ముంచెత్తుతున్న సంగతి తెలిసిందే. మొత్తం 31 సహాయ శిబిరాలు ప్రారంభించారు. ఇంఫాల్ తూర్పు జిల్లాలో మరింత తీవ్రస్థాయిలో వరదలు, వర్షాల ప్రభావం ఉండటంతో అక్కడి లోతట్టు ప్రాంతాల ప్రజలను వారి ఇళ్లు ప్రాంతాలను ఖాళీచేయించారు. హీంన్‌గాంగ్, వాంఘ్‌కేయి, ఖురాయి అసెంబ్లీ నియోజకవర్గాలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. ఇంఫాల్ తూర్పుజిల్లా మరింతగా దెబ్బతిన్నది. మొత్తం 47 చోట్ల కొండచరియలు విరిగిపడి అపారనష్టం కలిగించాయి. ఇంఫాల్ తూర్పు జిల్లాలో ఖురాయి, హీన్‌గాంగ్, చెకాన్ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయి. అనేక ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచిపోయింది. అనేక ప్రభుత్వ కార్యాలయాలు, ఆరోగ్యకేంద్రాలు, వివిధ వాణిజ్య కాంప్లెక్స్‌లలో కూడా వర్షపునీరు నిలిచింది. ఆకాశవాణి ఇంఫాల్ కాంప్లెక్స్, ప్రభుత్వ ఆధ్వర్యంలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వంటివి వరద నీట మునిగిపోయాయి. చెకాన్ ప్రాంతంలో ఇంఫాల్ నది పొంగిపొ ర్లడంతో ఈ నష్టం సంభవించింది. నెహ్రూ మెడికల్‌సైన్స్‌స్‌లో చికిత్స పొందుతున్న అనేకమందిని ఇతర ఆసుపత్రులకు తరలించారు. స్థానిక క్లబ్బులు, వలంటీర్లు, ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది రోగులను ఇతర ప్రాంతాలకు తరలించడంలో సాయం అందించారు. మహిళా ఆర్థోపేడిక్, సర్జరీ వార్డులు కింది భాగంలోనే ఉండటంతో వర్షపునీట మునిగిపోయాయి. గవర్నర్ అజయ్‌కుమార్‌భల్లా వివిధ ప్రాంతాల్లో పర్యటించి వరద పరిస్థితిని అంచనా వేసారు. అసోం రైఫిల్స్ సిబ్బంది సుమారు 800 మందిని రక్షించి ఇతర ప్రాంతాలకు తరలించారు. ప్రధాన కార్యదర్శి పికెసింగ్ ఇతర సీనియర్ అధికారులు కాంగ్లానాంగ్‌పాక్ తాంగ్, లైరిక్యేంగ్‌బామ్ లేకాయ్, సింగ్‌జామేయి వంతెనల ప్రాంతంలో వర్షపునీరు వచ్చిచేరింది ఇరిల్ నదీ ఇంపాల్ తూర్పు జిల్లాలో ప్రమాదస్థాయిని దాటింది. వరదల ప్రభావంతో గవర్నర్ వేసవి సెలవులను పొడిగించారు. తూర్పు,పశ్చిమ ఇంపాల్‌జిల్లాల్లోను, సేనాపతి సబ్‌డివిజన్‌సేనాపతి జిల్లాల్లో తదుపరి ఉత్తర్వులు అందేంతవరకూ మూసి ఉంచినట్లు ప్రభుత్వం ప్రకటించింది. సేనాపతి నది వ్యూలాండ్‌కాలనీలో పొంగి ప్రవహించింది. లోక్‌సభ ఎంపిక అంగోంచా బిమల్ అకోయిజామ్ మాట్లాడుతూ గవర్నర్ వెంటనే ఈ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని అభ్యర్థించారు. ఈమేరకు గవర్నర్‌కు అకోయిజామ్ లేఖరాసారు. ఈశాన్యరాష్ట్రాల్లో వరదలకు ఇప్పటివరకూ 34మంది చనిపోయారు. అసోంలో అయితే మొత్తం 764 గ్రామాలు వరదనీట మునిగిపోయినట్లు తేలింది. హోంమంత్రి అమిత్‌షా అసోం సీఎం హిమంత్ బిశ్వ శర్మతో ఫోన్‌లో మాట్లాడారు.

## కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి

### మరో ఏడుగురికి తీవ్రగాయాలు



**కోల్‌కత్తా, జూన్ 2:** సిక్కింప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతోముగ్గురు వ్యక్తులు చనిపోగా మరో ఆరుగురు సెక్యూరిటీ సిబ్బంది ఆచూకీ గల్లంతయింది. సిక్కింలోని ఛాతెన్‌వద్ద సైనిక స్థావరంపై కొండచరియలు విరిగిపడటంతో ఈ ప్రమాదం సంభవంచింది. ఆదివారం రాత్రి కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వర్షాలు కురుస్తుండటంతో పరిసరాల్లోని కొండలపైనుంచి చరియలు విరిగిపడ్డాయి. ఇప్పటివరకూ ముగ్గురి మృతదేహాలను రికవరీచేసారు. నలుగురు వ్యక్తులను స్వల్పగాయాలతో ఉండగా వెలికి తీసారని రక్షణ అధికారులు తెలిపారు. రక్షణ బృందాలు నిరంతరం అక్కడ పనిచేస్తున్నాయి. భారీ వర్షాలు కురుస్తున్నా సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో ప్రొక్లెయిన్లసాయంతో సహాయక చర్యలు చేపట్టారు. గడచిన కొద్దిరోజులుగా సిక్కింలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుంభవృష్టితో కొండ ప్రాంతాలన్నీ వరదనీట మునిగి పోయాయి. దీనితో ప్రజల దైనందిన జీవితాలకు సైతం తీవ్ర ఆటంకం ఏర్పడింది.




## థగ్‌లైఫ్ విడుదల కోసం హైకోర్టులో 'కమల్' పిటిషన్

**బెంగళూరు, జూన్ 2:** కమల్‌హాసన్ తన సినిమా థగ్‌లైఫ్ విడుదలకోసం కర్నాటక హైకోర్టును ఆశ్రయించారు. తన చిత్రం సజావుగా విడుదలయ్యేందుకు వీలుగా రక్షణ కల్పించాలని ఆయన పిటిషన్ దాఖలు చేసారు. కర్నాటక ఫిలిం ఛాంబర్ ఇటీవలే థగ్‌లైఫ్‌ను కర్నాటకలో ప్రదర్శనచేందుకు అనుమతించబోమని నిర్ణయించింది. కమల్‌హాసన్ కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పేంతవరకూ ఈనిర్ణయం అమలులో ఉంటుందని హెచ్చరించారు. నిర్మాతలు, పంపిణీదారులు, ఎగ్జిబిటర్లు మొత్తం ఈ సినిమాను బాయ్‌కాట్‌చేయాలని అంధనా వేసారు. వాస్తవానికి ఈసినిమా ఈనెల 5వ తేదీ విడుదలచేయాల్సి ఉంది. ఛాంబర్ పటిష్టమైన నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్రంలో ఈచిత్రం విడుదలచేసేందుకు అనుమతించబడలేదని వెల్లడించారు. ప్రముఖ చిత్ర నిర్మాణసంస్థ రాజ్‌కమల్ ఫిలిమ్స్ స్పందిస్తూ కర్నాటకలో ఈ చిత్రం నిషేధించకుండా తగు ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే చిత్రప్రదర్శన ప్రాంతాల్లో రక్షణకల్పించాలని చిత్ర నిర్మాతలు, నటులు, థియేటర్ ఓనర్లు, ప్రేక్షకులు ఎలాంటి ఇబ్బందులు లేనివిధంగా రక్షణ కల్పించాలని కమల్‌హాసన్ కోరారు. 300 కోట్లతోనిర్మించిన ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోంది. మణిరత్నం దర్శకత్వం వహించిన ఈ చిత్రం కమల్‌హాసన్, త్రిష కృష్ణన్, సిలంబరసన్, ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకత్వంలో వచ్చింది. అయితే కర్నాటక ఫిలించాంబర్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో చిత్రనిర్మాతలు హైకోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టు ఈ పిటిషన్‌ను ఇంకా లిస్టింగ్ చేయాల్సి ఉంది.

## నాన్‌బెయిలబుల్ వారంట్‌పై జార్ఖండ్ హైకోర్టుకు రాహుల్



**రాంచి, జూన్ 2:** జార్ఖండ్‌లోని చాయిబాసా ఎంపి ఎమ్మెల్యే కోర్టు జారీచేసిన నాన్‌బెయిల్‌బుల్ వారంట్‌పై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జార్ఖండ్ హైకోర్టులో సవాల్ చేసారు. 2018 నాటి పరువునష్టం కేసుకు సంబంధించి దిగువకోర్టు రాహుల్‌కు సమన్లు జారీచేసినా పట్టించుకోకపోవడంతో చివరకు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసింది. గతనెల 22వ తేదీనే చాయ్‌బాసా కోర్టు వారంట్ జారీచేసింది. ఈనెల 26వ తేదీ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరుకావాలని ఆదేశించింది. సిఆర్‌పిసి సెక్షన్ 205 ప్రకారం తన హాజరును మినహాయించాలని ఆయన తరపు న్యాయవాది పిటిషన్ దాఖలుచేసారు. అయితే ఆయన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. దీనితో రాహుల్‌గాంధీ జార్ఖండ్‌హైకోర్టులో పిటిషన్ దాఖలుచేస్తూ తన హాజరును మినహాయించాలని అభ్యర్థించారు. ఇప్పటికే ఒకసారి ఆయన జార్ఖండ్ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. ప్రస్తుతం ఆపిటిషన్ పెండింగ్‌లో ఉంది. చాయ్‌బాసా కోర్టు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేయడం సహేతుకం కాదని ఆయన వాదిస్తున్నారు. బిజెపిపై ఆయన చేసినవ్యాఖ్యలు పరువునష్టానికి దారితీసాయి. బిజెపినేతలు హత్యలుచేసేవారని, అబద్దాలకోరులని చేసిన వ్యాఖ్యలు ఇపుడు ఈకేసులో కీలకం అయ్యాయి. నిజానికి రాహుల్‌గాంధీమూడు పరువునష్టం కేసులు ఎదుర్కొంటున్నారు. ప్రధాని మోడీ, బిజెపి అధ్యక్షుడు అమిత్‌షాపైచేసిన వ్యాఖ్యలకు మరోటి. రెండుకేసులు రాంచి కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. మూడోకేసు చాయ్‌బాసా కోర్టు. రాంచిలో దాఖలయిన మొదటికేసుకు సంబంధించి సారే మోడీ చోర్‌హై అంటూ చేసిన వ్యాఖ్యలపైనే దాఖలయింది.

## వేటకొడవళ్లతో వెంటాడి వ్యక్తి హత్య

### ఆస్తి తగాదాలే కారణమన్న పోలీసులు



**కొప్పల్(కర్ణాటక), జూన్ 2:** ఆస్తి వివాదానికి సంబంధించి ఏడుగురు వ్యక్తులు ఒక వ్యక్తిపై వేటకొడవళ్లతో దాడిచేసి హత్యచేసారు. బాధితుడు కొప్పల్‌కు చెందిన వెన్నప్పనారినాల్ అని గుర్తించారు. దుండగులు వేటకొడవళ్లతో వెంటపడటంతో సమీపంలోని బేకరీలోకి పరుగులుతీసాడు. అయినా కూడా దుండగులు వెంటపడి బేకరీలోనే వేటకొడవళ్లతో దాడిచేసి హత్యచేసారు. బేకరీలో ఇద్దరు వ్యక్తులు ఆతడిపై దాడికి దిగినట్లు సిసిటివి ఫుటేజిలో కనిపించింది. ఒక వ్యక్తి పెద్ద కర్ర దుంగతో ఆతని తలపై కొట్టాడు. దీనితో కిందపడిన ఆతనిపై వేటకొడవళ్లతో దారుణంగా పొడిచి హత్యచేసారు. బాధితుడు సర్కిల్‌లో ఉన్న బేకరీలోకి పరుగులుతీస్తే ఆగంతకులు కూడా ఆతని వెంటనే పరుగులుతీసి మారణాయుధాలతో దాడికి దిగారు. కొన్ని సెకన్ల తర్వాత నారినాల్ బేకరీ బయటకు పరుగులుతీసాడు. గాయాలతో పరుగులుతీస్తున్నా నారినాల్ వెంటపడి దుండగులు ఆతడిని అనేకసార్లు పొడిచారు. బాధితుడు చనిపోయాడని ధృవీకరించుకున్న తర్వాత నిందితులంతా ఆప్రాంతంనుంచి వెళ్లిపోయారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఏడుగురిని అరెస్టు చేసారు. వారంతా రవి, ప్రదీప్, ఇద్దరు మంజునాథ్‌లు, నాగరాజ్, గౌతమ్, ప్రమోద్‌లని పోలీసులు తెలిపారు. వీరిమధ్య పాత శత్రుత్వం కొనసాగుతున్నట్లు రానురాను పెరిగి హత్యకు దారితీసిందని చెప్పుతున్నారు. నేరస్థలాన్ని సీనియర్ అధికారులు సందర్శించారు. మరికొందరిని అరెస్టుచేయాల్సి రావడంతో గాలింపు చర్యలు ముమ్మరంచేసారు. సమగ్ర దర్యాప్తు జరుగుతుందని, ఈ కేసులో మరికొందరిని అరెస్టు చేస్తామని సీనియర్ అధికారులు తెలిపారు.

## 12యేళ్ల తర్వాత పంజాబ్ డీఎస్పీకి బెయిల్



**చండీఘడ్, జూన్ 2:** అర్జున్ అవార్డు గ్రహీత, పంజాబ్ పోలీసు శాఖలో డీఎస్పీగా చేసిన జగదీశ్ బోలా 12 ఏళ్ల తర్వాత ఇవాళ పంజాబ్‌లోని భటిండా సెంట్రల్ జైలు నుంచి రిలీజ్ అయ్యాడు. మే 21వ తేదీన పంజాబ్, హర్యానా హైకోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసింది. సుమారు 700 కోట్ల విలువైన సింథటిక్ నార్కోటిక్స్ డ్రగ్ రాకెట్‌లో జగదీశ్ నిందితుడిగా ఉన్నాడు. బోలా రిలీజైన విషయాన్ని భటిండా సెంట్రల్ జైలు సూపరిటెండెంట్ మంజిత్ సింగ్ సిద్దూ ధృవీకరించారు. కఠినమైన షరతులపై హైకోర్టు బెయిల్ ఆదేశాలు జారీ చేసింది. 5 లక్షల పూచీకత్తుపై అతనికి బెయిల్ మంజూరీ చేశారు. పాస్‌పోర్టును అతను సరెండర్ చేశారు. కమ్యూనిటీ సర్వీసు ప్రాజెక్టులో పాల్గొనాలని ఆదేశించారు. జైలు నుంచి రిలీజైన 15 రోజుల్లోనే అతన 100 మొక్కలను నాటాల్సి ఉంటుంది. 2013 నవంబర్‌లో జగదీశ్ బోలాను అరెస్టు చేశారు. అంతర్ రాష్ట్ర డ్రగ్ ట్రాఫికింగ్ నెట్వర్క్‌లో అతన్ని ప్రధాన వ్యక్తిగా గుర్తించారు. పంజాబ్ పోలీసు శాఖ, కేంద్ర ఏజెన్సీలు అతన్ని పట్టుకున్నాయి. సుమారు 700 కోట్ల ఖరీదైన సూడోఫిడ్రైన్ లాంటి సింథటిక్ డ్రగ్స్‌ను ఆ ముఠా నుంచి స్వాధీనం చేసుకున్నారు. 2019లో సీబీఐ కోర్టు అనికి 24 ఏళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. మనీల్యాండరింగ్ కేసులో అతనికి 2024లో మరో పదేళ్ల శిక్ష పడింది. ఒకప్పుడు భారతీయ రెజ్లింగ్‌లో బోలాను కింగ్ కాంగ్‌గా పిలిచేవారు. 1991 ఏషియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించాడు.

## డ్రోన్ దాడి అద్భుతం: జెలెన్‌స్కీ



**కీవ్, జూన్ 2:** రష్యా భూభాగంలోకి చొచ్చుకెళ్లి నిర్వహించిన డ్రోన్ దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కొనియాడారు. ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందిస్తూ తమ సాయుధ దళాలు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించాయన్నారు. రష్యాకు చెందిన 40 విమానాలను ధ్వంసం చేసిన ఈ దాడికి స్పైడర్ వెబ్‌గా పేరు పెట్టినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన వరుసగా పోస్టులు చేశారు. 'ఇప్పుడే మా స్పెషల్ ఫోర్స్ అధిపతి వాసిల్ మలియుక్ అద్భుతమైన ఆపరేషన్ గురించి వెల్లడించారు. ఇది పూర్తిగా శత్రు భూభాగంలో లక్ష్యాలపై జరిగింది. ఉక్రెయిన్‌పై దాడులకు వాడుతున్న ఆయుధాలను ఎంపిక చేసి మళ్లీ ధ్వంసం చేశాం. రష్యాకు ఇది చాలా తీవ్రమైన నష్టం. ఆ దేశానికి ఇలా జరగాల్సిందే' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు చెందిన సెక్యూరిటీ సర్వీసెస్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సోమవారం తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో శాంతి చర్చలు జరగనున్న వేళ ఈ దాడులు చోటు చేసుకోవడం గమనార్హం. దాడుల కోసం ఉక్రెయిన్ డ్రోన్లను కంటెయినర్లలో రష్యాలోకి తరలించింది. అందుకే రష్యా భూభాగంలో 4,400 కిలోమీటర్ల లోపలికి చొచ్చుకొని వెళ్లి మరీ దాడులు చేయగలిగింది. మధ్యాహ్న సమయం లో ఇర్కుట్స్క్ ప్రాంతంలోని పలు వైమానిక స్థావరాలపై దాడులు చేయడంతో 41 యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయి. దీంతోపాటు ర్యాజన్, ముర్మన్స్క్ ప్రాంతాల్లోనూ ఉక్రెయిన్ డ్రోన్లతో దాడులు చేసిందని రష్యన్ అధికారులు తెలిపారు.

## సింధుప్రావిన్స్ హిందూ ఆలయ భూములు కబ్జా



**కరాచీ, జూన్ 2:** పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్సులో హిందువులు ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఆ ప్రావిన్సులోని హైదరాబాద్ సిటీలో ఉన్న చరిత్రాత్మక ఆలయానికి చెందిన ఆరు ఎకరాల భూమిని కబ్జా చేసిన నేపథ్యంలో నిరసన చేపట్టారు. ముసా ఖతియాన్ జిల్లాలో ఉన్న టాండో జామ్ పట్టణంలో ఈ ఆందోళన జరిగింది. కరాచీకి 180 కిలోమీటర్ల దూరంలో ఆ ప్రాంతం ఉన్నది. ముసా ఖతియాన్‌లో ఉన్న శివాలయాన్ని ఆక్రమించి, అక్కడ అక్రమ కట్టడాన్ని నిర్మిస్తున్నట్లు హిందూ సంఘం నేత సీతల్ మేఘ్వార్ ఆరోపించారు. నిరసన ప్రదర్శలో మహిళలు, చిన్నారులు కూడా పాల్గొన్నారు. పాకిస్థాన్ దళిత్ ఇతెహద్ సంస్థ ఇచ్చిన పిలుపు మేరకు ఆందోళన నిర్వహించారు. శ్మశానవాటిక వద్ద కూడా నిర్మాణం జరుగుతున్నట్లు హిందూ నేత రామ్ సుందర్ తెలిపారు. నిర్మాణాలు చేపడుతున్న సింధ్‌లోని శక్తివంతమైన ఖాష్‌ఖేలీ వర్గానికి చెందిన బిల్డర్లపై చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే హైదరాబాద్ సిటీలో నిరసన చేపడుతామని ఓ హిందువు తెలిపారు.

## విరాట్ కోహ్లి పబ్‌పై కేసు నమోదు




**బెంగళూరు, జూన్ 2 :** టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి కి చెందిన ఓ పబ్‌పై కేసు నమోదైంది. బెంగళూరులోని ఎమ్‌జీ రోడ్డులో ఉన్న కోహ్లికి చెందిన వన్ 8 కమ్యూన్‌లో స్మోకింగ్ జోన్ లేకపోవడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు కబ్బన్ పార్క్ పోలీసులు రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. కాగా, కోహ్లికి చెందిన ఈ పబ్‌పై కేసు నమోదు కావడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలో పలు కారణాలతో అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పబ్ నిర్ణీత సమయానికి మించి తెరిచి ఉండటంతో గతేడాది జులైలో కేసు బుక్ చేసిన విషయం తెలిసిందే. అర్ధరాత్రి భారీగా సౌండ్లు రావడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు కబ్బన్ పార్క్ పోలీసులు నగరంలోని రెస్టారెంట్లు, బార్లు, పబ్బులపై స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో ఎమ్‌జీ రోడ్డులోని వన్ 8 కమ్యూన్, చర్చి స్ట్రీట్‌లోని ఎంపైర్ రెస్టారెంట్, బ్రిగేడ్ రోడ్డులోని పాంజియో బార్ అండ్ రెస్టారెంట్లు అర్ధరాత్రి 1:30 గంటల వరకూ తెరిచి ఉంచడాన్ని గుర్తించారు. దీంతో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అర్ధరాత్రి దాటినా తెరిచి ఉంచడంతో ఆయా రెస్టారెంట్లపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ తర్వాత గతేడాది డిసెంబర్‌లో కూడా ఈ పబ్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. పబ్ నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనకు పాల్పడినట్లు బెంగళూరు బృహత్ మహా నగర పాలిక అధికారులు గుర్తించి నోటీసులు జారీ చేశారు.

## నోటీసులకు స్పందించని అమెరికా..రాయితీలకు కోత



**వాషింగ్టన్, జూన్ 2:** అమెరికాకు చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ఇటీవల ప్రపంచ వాణిజ్య సంస్థ(డబ్ల్యుటిఒ)కు వెల్లడించింది. ముఖ్యంగా భారత్ స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ప్రపంచ వాణిజ్య సంస్థ ద్వారా అమెరికాకు నోటీసులు ఇప్పించింది. కాగా ఆ నోటీసులను అగ్రరాజ్యం తిరస్కరించింది. బహుపాక్షిక వాణిజ్య నియమాలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఉక్కు, అల్యూమినియంపై తమ సుంకాలు భారత్ పేర్కొన్నట్లుగా 'భద్రతా చర్యలు' కాదని, జాతీయ భద్రతా పరిగణనలపై ఆధారపడి ఉన్నాయని తెలిపింది. ఈ విషయంపై న్యూఢిల్లీతో ఎటువంటి చర్చలు నిర్వహించబోమని ట్రంప్ యంత్రాంగంలోని అధికారులు వెల్లడించారు. దీంతో దామాషా ప్రకారం అమెరికా దిగుమతులకు ఇస్తున్న రాయితీలను తొలగించాలని భారత్ భావిస్తోంది. భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉక్కు, అల్యూమినియంలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు తొలుత ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ఈ సుంకాలను జూన్ 4 నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీనివల్ల 7.6 బిలియన్ దాలర్ల విలువైన భారత్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. దీంతో అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంబిస్తోందని తప్పుబడుతూ భారత్ ప్రపంచవాణిజ్య సంస్థను ఆశ్రయించింది.

## కొలరాడో మాల్‌లో దుండగుడి యాసిడ్ దాడి

**కొలరాడో, జూన్ 2:** అమెరికాపై ఉగ్రవాదులు మళ్లీ పంజా విసిరారు. కొలరాడోలోని ఓ మాల్‌పై దాడి చేశారు. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఇప్పటివరకు ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం సంభవించలేదని పోలీసులు వెల్లడించారు. ఇది ఉగ్రవాద చర్యగా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ నిర్ధారించింది. దీన్ని ఉగ్రదాడిగా భావిస్తున్నామని ఎఫ్బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. దీనిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్లు చెప్పారు. ఎఫ్బీఐ ఏజెంట్లు రంగం లోకి దిగారని, స్థానిక పోలీసు యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ దర్యాప్తు మొదలు పెట్టారని వివరించారు. కొలరాడో బౌల్డర్ లో గల పెరల్ స్ట్రీట్ మాల్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ దేశ కాలమానం ప్రకారం. మధ్యాహ్నం 1:26 నిమిషాలకు ఈ దాడి సంభవించింది. పెరల్ స్ట్రీట్ మాల్ లో ఓ సెలబ్రేషన్ లో పాల్గొన్న పాలస్తీనియన్లపై ఓ వ్యక్తి మొలోటొవ్ కాక్‌టెయిల్ వంటి కెమికల్ ను చల్లాడు. దీన్ని ఫైర్ బాంబ్స్‌గా ఆ తరువాత పోలీసులు నిర్ధారించారు. రెండు పెద్ద బాటిళ్లతో అతను సంఘటన స్థలానికి చేరుకోవడం, హఠాత్తుగా అక్కడున్న వాళ్లపై దీన్ని చల్లడానికి సంబంధించిన వీడియోలు విడుదల అయ్యాయి. ఈ ఘటనలో పలువురికి కాలిన గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తిని ఇజ్రాయెల్ మద్దతు దారుడిగా భావిస్తోన్నారు.



## కెనడా జీ7 సమావేశానికి భారత్ డుమ్మా!



**న్యూఢిల్లీ, జూన్ 2:** ప్రత్యేక ఖలిస్తాన్ ఉద్యమానికి మద్దతుగా ఉన్న వారికి మద్దతిస్తున్న కెనడా భారత్ తో దౌత్యసంబంధాలను తెంచుకుంటూ పోతోంది. గతంలో ఖలిస్తాన్ ఉగ్రవాది హార్దీప్ సింగ్ నిజ్జార్ హత్య తర్వాత ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగాక్షీణిస్తూవస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాలూ దౌత్యవేత్తల బహిష్కరణలు కూడా చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో కెనడాలో ప్రభుత్వం మారినా భారత్ వైఖరి మాత్రం మారేలా కనిపించడం లేదు. ఈ నెల 15 నుంచి 17 వరకూ కెనడాలో జీ7 శిఖరాగ్ర సదస్సు జరగబోతోంది. దీనికి ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, బ్రిటన్, జపాన్, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు హాజరవుతున్నాయి. ఈ మేరకు కెనడా పంపిన ఆహ్వానాల్ని ఆయా దేశాలు అంగీకరించాయి. అయితే భారత్ కు మాత్రం కెనడా నుంచి జీ 7 సదస్సుకు రావాలని ఆహ్వానం అందలేదు. జీ7 సభ్య దేశమైన భారత్‌కు కెనడా ఆతిథ్యదేశం హోదాలో ఆహ్వానం పంపాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకూ ఆహ్వానం రాలేదు. దీంతో భారత్ కూడా ఈ సదస్సు విషయంలో కీలక నిర్ణయం దిశగా అడుగులేస్తోంది. భారత ప్రధాని నరేంద్ర మోడీ కెనడాలో జరిగే జీ7 సదస్సుకు ఆహ్వానం అందినా వెళ్లకపోవచ్చని తెలుస్తోంది.



## సిసిలీలో మౌంట్ ఎట్నా అగ్నిపర్వతం విస్ఫోటం

**అంకారా, జూన్ 2:** ఇటలీలోని సిసిలీలో మంచుతో కప్పబడిన 'మౌంట్ ఎట్నా' అగ్నిపర్వతం విస్ఫోటనం చెందింది. దీంతో అగ్నిపర్వతం నుంచి బూడిద పెద్ద ఎత్తున ఎగసిపడుతోంది. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 10 గంటలకు ప్రారంభమైన విస్ఫోటనం అర్ధరాత్రి మూడుగంటల తర్వాత గరిష్ఠ స్థాయికి చేరుకున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. అగ్నిపర్వతం ఒక్కసారిగా బద్దలవడంతో పర్యాటకులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రాణ భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. మరోవైపు అప్రమత్తమైన అధికారులు సమీప గ్రామ ప్రజలను, పర్యాటకులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కొన్ని గంటలుగా అగ్నిపర్వతం నుంచి బూడిద ఎగసిపడుతూనే ఉందని ఇలాగే కొనసాగితే మరిన్ని విస్ఫోటనాలు సంభవించే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . ఏడాదికి ఒకసారైనా ఈ అగ్నిపర్వతం విస్ఫోటనం చెందుతుందని అక్కడి అధికారులు చెబుతారు. ఎట్నా పర్వతం ఏటా సగటున 14 మిమీ (0.55 అంగుళాలు) చొప్పున మధ్యధరా సముద్రం వైపు కదులుతున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇక ఈ అగ్ని పర్వతం 2013లో యునెస్కో వారసత్వ జాబితాలో చోటుదక్కించుకోవడం విశేషం.

## శర్మిష్టను విడుదల చేయాలి: ఢిల్లీ బార్‌కౌన్సిల్ డిమాండ్

**న్యూఢిల్లీ, జూన్ 2:**'ఆపరేషన్ సిందూర్'పై కించపరిచే వ్యాఖ్యలు చేశారని న్యాయవిద్యార్థిని శర్మిష్ట పనోలిని పోలీసులు అరెస్టుచేసిన విషయం తెలిసిందే. కాగా ఆమెను వెంటనే విడుదల చేయాలని ఢిల్లీ బార్‌కౌన్సిల్ డిమాండ్ చేసింది. బార్ కౌన్సిల్‌చైర్మన్ సూర్యప్రకాష్ ఖత్రి మాట్లాడుతూ శర్మిష్ట చేసిన పోస్టువల్ల కొందరికి బాధకలిగినప్పటికీ వెంటనే దానిని డిలీట్ చేసి క్షమాపణలు చెప్పినప్పటికీ ఇటువంటి చర్యలు తీసుకోవడం సరైంది కాదన్నారు. బాలీవుడ్ ప్రముఖుల మౌనాన్ని ప్రశ్నిస్తూ మే 14న శర్మిష్ట సోషల్ మీడియా వేదికగా చేసిన వీడియో పోస్ట్ తీవ్ర వివాదాస్పదమైంది. దీంతో తన పోస్టులు, రీల్స్ తొలగించి ఆమె క్షమాపణలు కోరారు.

## ముస్లిం ఓట్లకోసమే ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకిస్తున్న మమత

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా!



**కోల్‌కతా, జూన్ 2:** ముస్లిం ఓటుబ్యాంకును సంతృప్తిపరచడానికే ఆపరేషన్ సిందూర్, వక్ఫ్ సవరణ చట్టాలను పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శించారు. బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో మతపరమైన అల్లర్లు రాష్ట్ర ప్రాయోజితమని, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన అనేకమంది సీనియర్ నాయకులు వాటిలో పాల్గొన్నారని ఆరోపించారు. ఆ అల్లర్లను ఎదుర్కొనేందుకు సరిహద్దు భద్రత దళాన్ని పంపిస్తామంటే తృణమూల్ సర్కార్ అంగీకరించలేదని, వారు వచ్చి ఉంటే హిందువుల్ని కాపాడటం వీలయ్యేదని చెప్పారు. కోల్‌కతాలో బిజెపి నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ఆడబిడ్డలు ముఖ్య మంత్రికి, తృణమూల్ కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పిస్తారు. బంగ్లాదేశ చొరబాటుదారుల కోసం సరిహద్దుల్ని మమత తెరిచి ఉంచారు. దేశభద్ర తతో ముడిపడిన తదుపరి ఎన్నికల్లో రాష్ట్ర సర్కార్‌ను కూకటివేళ్లతో పెలికించడానికి బిజెపి శ్రేణులు పాటుపడాలన్నారు.

## రైల్వే స్టేషన్‌లో బాంబులు పెట్టామని బెదరింపు కాల్స్



**జమ్ము, జూన్ 2:** జమ్మురైల్వేస్టేషన్‌ను బాంబులతో పేల్చివేస్తామని బెదిరింపు కాల్ రావడంతో ఆప్రాంతంలో భద్రతా బలగాలు విస్తృత స్థాయి తనిఖీలుచేపట్టాయి. జమ్ము మెయిన్‌స్టేషన్‌లో బాంబును పెట్టామని ఆగంతకులు ఫోన్లు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. పోలీసులు, రైల్వే పోలీసులు వెనువెంటనే రంగంలోకి దిగి మొత్తం స్టేషన్‌లో తనిఖీలుచేసారు. ప్రస్తుతం ఫోన్‌చేసిన వ్యక్తి ఎవరై ఉంటారన్న అంశంపైనే సాంకేతిక అంశాలపరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ గాలింపు కొన్ని గంటలపాటు రైల్వేస్టేషన్‌లో ప్రతి విభాగాన్ని తనిఖీలుచేసారు. ఆదివారం రాత్రినుంచి సోమవారం వరకూ ఇదే తనిఖీలుకొనసాగాయి. పోలీస్ జాగిలాలు, మెటల్ డిటెక్టర్లు వంటివాటితో తనిఖీలు నిర్వహించారు. సీనియర్ అధికారులు, రైల్వే సీనియర్ అధికారులు సైతం ఆఘమేఘాలమీద స్టేషన్‌కువచ్చి తనిఖీలను పర్యవేక్షించారు.

# నేడే తుది పోరు



## పంజాబ్, బెంగళూరు మధ్య హై టెన్షన్ మ్యాచ్
## పొంచి ఉన్న వరుణుడి ముప్పు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్-2025, సీజన్ 18 ఫైనల్ పోరుకు సిద్ధమైంది. నేడు పంజాబ్ కింగ్స్‌కు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు మధ్య హైటెన్షన్ మ్యాచ్ జరగనుంది. ఇందుకు గాను అహ్మదాబాద్‌లోని ఐకానిక్ నరేంద్ర మోడీ స్టేడియంలో రెండు జట్లు తలపడే చారిత్రాత్మక పోరుకు వేదిక సిద్ధమైంది. రెండు జట్లు ఇంకా ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను ఇప్పటి వరకూ గెలుచుకోకపోవడంతో, ఈ సీజన్‌లో టోర్నమెంట్ కొత్త ఛాంపియన్‌ను పట్టాభిషేకం చేయనుంది. ఈసారి అయినా 'కప్ నమ్దే సాలా' అనాలని బెంగుళూరు ఎదురు చూస్తుంటే, ఒక్కసారైనా కప్ కొట్టాలని పంజాబ్ కూడా అంతే పట్టుదలతో ఉంది. అయితే ఈ ఫైనల్ మ్యాచ్‌కు వరుణిడి ముప్పు పొంచి ఉంది. ఈ కీలక మ్యాచ్‌కు వర్షం ఆటంకం కలిగించే అవకాశం ఉందని అహ్మదాబాద్ వాతావరణ శాఖ చెబుతోంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, అహ్మదాబాద్‌లో జూన్ 3 సాయంత్రం నుంచి రాత్రి వరకు వాతావరణం మేఘావృతంగా ఉండి, వర్షం పడే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ సమయంలో గంటకు 10-15 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, దీని వల్ల మ్యాచ్ ఆలస్యం కావచ్చని లేదా ఓవర్లు తగ్గించే అవకాశం హెచ్చరించింది.
ఒకవేళ భారీ వర్షం పడితే ఓవర్లు కుదించకుండా మరుసటి రోజు ఈ నెల 4న నిర్వహించన్నారు. ఒక వేళ రిజర్వ్ డే రోజు కూడా వర్షం వల్ల మ్యాచ్ జరగకపోయినట్లయితే లీగ్ స్టేజ్‌లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టును ఛాంపియన్‌గా ప్రకటిస్తారు. ఇక ఈ ఫైనల్ మ్యాచ్‌లో బెంగుళూరు రాజత్ పాటిదార్ కెప్టెన్సీలో అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్‌కు చేరగా, పంజాబ్ కింగ్స్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో ఆశ్చర్యకరమైన బ్యాటింగ్, బౌలింగ్‌కాంబినేషన్తో ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. రాజత్ పాటిదార్ ఈ సీజన్లో రాయల్ ఛాలెంజర్స్‌ను నడిపిస్తూ 15 మ్యాచ్‌ల్లో 450 పరుగులు సాధించి, జట్టును ఫైనల్స్‌కు చేర్చడంలో కీలక పాత్ర పోషించాడు. ఇక శ్రేయస్ అయ్యర్ కింగ్స్ తరపున 13 మ్యాచ్‌ల్లో 380 పరుగులతో జట్టును సమర్థవంతంగా నడిపించాడు. ఈనేపథ్యంలో రెండువైపులాశక్తివంతమైన బ్యాటింగ్ లైనప్‌లు మరియు ఆటను మార్చేబౌలర్లతో పోరుకు సిద్ధమవుతున్నాయి.




## నార్వే చెస్ టోర్నీలో.. వరల్డ్ నంబర్ వన్‌పై
# గుకేష్ సంచలనం
## హోరా హోరీ పోరులో కార్ల్‌సన్‌పై గెలుపు

**న్యూఢిల్లీ:** నార్వే చెస్ టోర్నమెంట్‌లో భారత్ యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ సంచలనం సృష్టించాడు. ప్రపంచ దిగ్గజం వరల్డ్ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఖంగు తినిపించాడు. క్లాసికల్ చెస్ పోటీలో కార్ల్‌సన్‌ను ఓడించడం గుకేశ్‌కు ఇదే మొదటిసారి. అలాగే ఈ గెలుపుతో తొలిరౌండ్లో ఓటమికి గుకేశ్ ప్రతీకారం తీర్చుకున్నట్లు అయింది. సోమవారం జరిగిన ఈ టోర్నీ ఆరో రౌండ్‌లో కార్ట్‌సన్‌ను గుకేష్ ఓడించాడు. చివరి వరకూ హోరా హోరీగా సాగిన ఈ గేమ్‌లో ఎట్టకేలకు గుకేష్ పైచేయి సాధించాడు. ఈ గేమ్‌లో మధ్య వరకూ కార్ల్‌సన్ ఆధిపత్యం చెలాయించాడు. కానీ ఎండ్‌గేమ్ సమయానికి 34 ఏళ్ల కార్ల్‌సన్ చేసిన ఒక చిన్న తప్పిదాన్ని గుకేష్ అవకాశంగా తీసుకుని ఉపయోగించుకున్నాడు. ఆరో రౌండ్‌లో తెల్లపావులతో బరిలోకి దిగిన గుకేశ్ తీవ్ర ఒత్తిడిలోనూ అద్భుతంగా ఆడాడు. కార్ల్‌సన్ చేసిన చిన్న తప్పును చక్కగా వినియోగించుకుని పూర్తిగా గేమ్‌పై పట్టు సాధించాడు. సొంత వేదికగపై మాగ్నస్‌ను బోల్తా కొట్టించాడు. కార్ల్‌సన్ మ్యాచ్ ఆద్యంతం పైచేయి సాధించినప్పటికీ, ఒత్తిడిని చిత్తుచేస్తూ గుకేశ్ చివరలో ప్రత్యర్థికి చెక్‌మేట్ పెట్టాడు. ఇక గుకేష్ చేతిలో ఓటమిని ప్రపంచ దిగ్గజం కార్ల్‌సెన్ తట్టుకోలేకపోయాడు. ఒక దశలో తీవ్ర అసహనానికి గురైన మాగ్నస్ ఓ మై గాడ్ అంటూ పిడికిలితో ఒక్కసారిగా చెస్ బోర్డు టేబుల్‌పై బలంగా పంచ్ చేశాడు. అనంతరం గుకేష్‌కు రెండు సార్లు సారీ చెప్పి వెంటనే అక్కడి నుండి వెళ్లిపోయాడు. ఇక వరల్డ్ నెంబర్ వన్ ఆటగాడిని ఓడించిన గుకేష్ కాసేపు షాక్‌లో ఉండిపోయాడు. కాగా ఈ గెలపుతో మూడు విలువైన పాయింట్లు సొంతం చేసుకున్నాడు. తద్వారా ఈ టోర్నీ పాయింట్ల పట్టికలో గుకేష్ రెండో స్థానానికి దూసుకొచ్చాడు. ప్రస్తుతం అతని స్కోరు 8.5 పాయింట్లు కాగా, రెండో స్థానంలో ఉన్న అమెరికన్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాకు కేవలం ఒక పాయింట్ తక్కువగానే ఉన్నాడు.

## భారత్ మహిళా హాకీ జట్టు ఓటమి

**న్యూఢిల్లీ:** ఫోర్ నేషన్స్ టోర్నమెంట్‌లో భారత జూనియర్ మహిళల హాకీ జట్టు ఆతిధ్య అర్జెంటీనా చేతిలో 2-4 తేడాతో పరాజయం చెందింది. కనికా సివాచ్ ఈ మ్యాచ్‌లో తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించింది. 11వ నిముషం, 45వ నిముషంలో భారత్ తరపున రెండు సార్లు గోల్స్ చేసింది. ఆట వేగంగా ప్రారంభమైన మొదటి క్వార్టర్‌లోనే 4 గోల్స్ నమోదయ్యాయి. సోల్ గిగ్నెట్ గుణజు 5వ నిముషంలో గోల్ చేసి స్కోరింగ్‌ను ప్రారంభించడంతో అర్జెంటీనా అద్భుతమైన ఆరంభాన్ని పొందింది. కొన్ని నిముషాల తర్వాత సోల్ ఓల్లాలా డి లాబ్రా 7వ నిముషంలో ఒక గోల్ చేసి ఆధిక్యాన్ని రెట్టింపు చేసి ఆతిధ్య జట్టును పూర్తిగా నియంత్రణలోకి తీసుకొచ్చింది. 11వ నిముషంలో కనికా ద్వారా భారతదేశం ఒక గోల్‌ను వెనక్కి తీసుకుంది. అయితే అర్జెంటీనా త్వరిత గతిన స్పందించి మిలాగ్రోస్ డెల్ వల్లే అలస్ట్రా 13వ నిముషంలో 2 గోల్స్ పరిపుష్టిని పునరుద్ధరించింది. దీంతో ప్రశాంతంగా ముగిసిన రెండవ క్వార్టర్ తర్వాత అరెజంటీనా 37వ నిముషంలో మాక్సిమా డు పోర్టల్ ద్వారా 4వ గోల్ చేసింది. 45వ నిముషంలో కనికా తన రెండవ గోల్ చేసి భారత్‌కు ఆశను కల్పించింది. కానీ అర్జెంటీనా చివరి క్వార్టర్‌ను విజయవంతంగా పూర్తి చేసి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.

## ఫ్రెంచ్ ఓపెన్‌లో
# అల్కరాజ్ విజయం



**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్-2025లో కార్లోస్ అల్కరాజ్ బెన్ షెల్టన్‌ను ఓడించి చివరి ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవడానికి ప్రస్తుత ఛాంపియన్ కార్లోస్ అల్కరాజ్ అమెరికాకు చెందిన 13వ సీడ్ బెన్‌షెల్టన్‌తో జరిగిన పోరులో విజయం సాధించాడు. పారిస్‌లో సోమవారం జరిగిన మ్యాచ్‌లో కోర్ట్ ఫిలిప్ చాట్రియర్‌పై అల్కరాజ్ మూడు గంటలకు పైగా అద్భుతమైన సర్వ్‌లు, పవర్‌హిట్టింగ్‌లు కురిపించాడు. వీటితో పాటు, డ్రాప్‌షాట్‌ల తర్వాత అల్కరాజ్ 7-6 (10/8), 6-3, 4-6, 6 -4తో విజయం సాధించాడు. నాలుగుసార్లు గ్రాండ్ స్లామ్ విజేత అయిన ఈ ఆటగాడు తొలి సెట్‌ను గట్టిగా కైవసం చేసుకున్నాడు, కానీ ఒకే ఒక్క బ్రేక్ పాయింట్ మాత్రమే లభించింది, సుదీర్ఘమైన టైబ్రేక్ ముగింపులో ఇద్దరు ఆటగాళ్లకు ఓపెనర్‌ను కైవసం చేసుకునే అవకాశాలు లభించాయి. రెండో సెట్‌లో అల్కరాజ్ చివరికి పెద్ద ఆటగాడైన షెల్టన్‌పై విరామం తీసుకున్నప్పుడు, అతను రెండు సెట్ల ఆధిక్యంలోకి వెళ్లడానికి సరిపోయింది. కానీ మరోసారి అల్కరాజ్ వరుస సెట్ల విజయాన్ని చూడలేకపోయాడు. షెల్టన్ నాలుగు ఫ్రేమ్‌లలో ఎక్కువ ఓపెన్‌ను ఎడ్జ్ చేయడానికి రెండు సర్వ్ బ్రేక్‌లను అందించాడు. అయినప్పటికీ, 22 ఏళ్ల అతను నాల్గవ సెట్‌లో తిరిగి పుంజుకుని ఆధిక్యాన్ని సంపాదించాడు, తర్వాత సెంటర్ కోర్టులో సంధ్యా సమయం అస్తమించే వరకు ఆడి విజయాన్ని కైవసం చేసుకున్నాడు.

## థాయిలాండ్ ఓపెన్‌లో..
# బాక్సర్లు దీపక్, నమన్‌లకు స్వర్ణం



**న్యూఢిల్లీ:** థాయిలాండ్ ఓపెన్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారతదేశం తరపున పోటీ పడిన దీపక్, నమన్ తన్వర్ రెండు స్వర్ణాలు సాధించారు. దీంతో భారత్ ఖాతాలో మొత్తం 8 పతకాలు జమ అయ్యాయి. అంతర్జాతీయ దిగ్గజ ప్రత్యర్థులతో పోటీ పడుతున్నప్పటికీ భారత బాక్సర్లు అద్భుతమైన ప్రదర్శ నలు ఇచ్చారు. బ్యాంకాక్‌లో సోమవారం జరిగిన పురు షుల 75 కిలోల విభాగంలో భారత్ బాక్సర్ దీపక్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అబ్దురఖిమోవ్ జావోఖిర్‌పై 5:0 తేడాతో విజయం సాధించి స్వర్ణం సాధించాడు. అలాగే 90 కిలోల ఫైనల్‌లో మరో భారత్ బాక్సర్ నమన్ తన్వర్ చైనాకు చెందిన హాన్ జుయెజెన్‌పై 4:1 తేడాతో విజయం సాధించాడు. ఇక మహిళల 80+ కిలోల ఫైనల్లో భారత్‌కు చెందిన బాక్సర్ కిరణ్ రజత పతకాన్ని సంపాదించింది. కజకిస్తాన్‌కు చెందిన యెల్దానా తలిపోవా చేతిలో 2:3 తేడాతో ఓడిన ఆమె రజతంతో సరిపెట్టుకుంది. ఇక దీపక్ అబ్దురఖిమోవ్‌పై అద్భుతమైన విజయంతో భారతదేశం యొక్క బంగారు పతకాల జాబితానుప్రారంభించాడు. అతను ప్రారంభంలో జాగ్రత్తగా ఉన్నా ప్రారంభ రౌండ్ మధ్యలో బౌట్‌ను నియంత్రించడం ప్రారంభించి దూసుకుపోయాడు. అలాగే 90కిలోల ఫైనల్లో, తన్వర్ ప్రారంభంనుంచే హాన్‌పై దూకుడుగా ఆడటం మొదలు పెట్టి, మొదటి రెండు రౌండ్లలో ఆధిపత్యం చెలాయించడంతో భిన్నమైన విధానాన్ని అవలంబించాడు. తన్వర్ సురక్షితంగా ఆడటం ప్రారంభించినప్పటికీ, పట్టికలను తారుమారు చేయడానికి ప్రయత్నించ లేదు, మూడవ రౌండ్‌లో చైనీయులు అడ్డుకున్నాయి. అయితే పట్టు సాధించి స్వర్ణాన్ని సాధించాడు. అలాగే ఐదుగురు భారత మహిళా బాక్సర్లు కూడా కాంస్య పతకాలతో స్వదేశానికి తిరిగి రానున్నారు. తమన్నా (51 కిలోలు), ప్రియా (57 కిలోలు), సంజు (60 కిలోలు), సనేహ్ (70 కిలోలు) మరియు లాల్ఫక్మావి రాల్టే బలమైన ప్రదర్శనతో పోడియంపై నిలిచారు. ఇక సెమీఫైనల్ బౌట్‌లో గెలిచినప్పటికీ, ఉజ్బెకిస్తాన్‌కోచ్‌ను బాధపెట్టేలా వ్యవహరించిన భారతబాక్సర్ అన్షుల్ గిల్‌ను అనర్హుడిగా ప్రకటించారు.

# వాణిజ్యం

## ఇప్పటికీ ప్రజల వద్దనే
# రూ.2వేల నోట్లు: ఆర్‌బిఐ



**ముంబై, జూన్ 2:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రూ.2,000 నోట్లను రద్దు చేసిన రెండు సంవత్సరాల తరువాత కూడా రూ.6,181 కోట్ల విలువైన నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. ఆర్బీఐ సోమవారం విడుదల చేసిన అధికారిక డేటాలో ఇందుకు సంబంధించి సమాచారం అందించింది. ఈ రూ. 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని, వంద శాతం ఇంకా తమ వద్దకు చేరలేదని తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మే 19, 2023న రూ.2000 నోట్లను చలామణి నుండి పసంహరించుకుంటు న్నట్లు ప్రకటించింది. మే 19, 2023న వ్యాపారం ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న రూ.2000 నోట్ల మొత్తం విలువ రూ.3.56 లక్షల కోట్లుగా ఉండగా, మే 31, 2025న వ్యాపారం ముగిసే సమయానికి ఇది రూ.6,181 కోట్లకు తగ్గిందని ఆర్‌బిఐ ప్రకటనలో తెలిపింది. ఈ విధంగా మే 19, 2023 వరకు చెలామణిలో ఉన్న రూ. 2000 నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చాయని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. ఈ నోట్లను డిపాజిట్ చేయడానికి లేదా మార్పిడి చేసుకోవడానికి అక్టోబర్ 7, 2023 వరకు అన్ని బ్యాంకు శాఖలలో అందుబాటులో ఉంది. ఇప్పుడు ఈ సౌకర్యం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన 19 ఇష్యూ కార్యాలయాలలో మాత్రమే అందుబాటులో ఉంది. ఆర్‌బిఐ జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ.2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను ఇండియన్ పోస్ట్ ద్వారా ఏ ఆర్బీఐ కార్యాలయానికైనా పంపి తమ బ్యాంకు ఖాతాలలో జమ చేసుకోవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, 2000 రూపాయల నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చినప్పటికీ, రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని ఆర్బీఐ పేర్కొంది. రూ.6,181 కోట్ల విలువైన ఈ రూ.2000 రూపాయల నోట్ల సంఖ్య దాదాపు 3 కోట్లు. మీ దగ్గర కూడా రూ.2000 నోటు ఉంటే, మీరు దానిని పోస్ట్ ఆఫీస్ ద్వారా రీఫండ్ కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తిరిగి పంపవచ్చు.

## 353 బ్యాంకులపై ఆర్‌బిఐ పెనాల్టీ

**ముంబై, జూన్ 2:** నిబంధనలు ఉల్లంఘించిన బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకుంటోంది. భారీ జరిమానాలు విధిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 353 బ్యాంకులు, ఇతర నియంత్రిత సంస్థలపై రూ.54.78కోట్ల పెనాల్టీ విధించినట్లు ఆర్‌బిఐ తాజాగా విడుదల చేసిన తన వార్షిక నివేదికలో తెలిపింది. సైబర్‌సెక్యూరిటీ, ఎక్స్‌పోజర్ నిబంధనలు, ఆదాయ గుర్తింపు, ఆస్తుల వర్గీ కరణ, కెవైసి మార్గదర్శకాలు, మోసాల వర్గీకరణ, రిపోర్టింగ్ విషయాల్లో నిబంధనలు పాటించనిబ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీలు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు, సహకార బ్యాంకులపై ఆర్‌బిఐ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు తీసుకుంది. సెంట్రల్ డిపాజిటరీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ఆన్ లార్జ్ క్రెడిట్స్‌కు డేటాను సమర్పించడం, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకుఇన్ఫర్మేషన్ తెలియచేయడం వంటి అంశాల్లోనూ అలసత్వం ప్రదర్శించాయి.

## భారత్‌లో తయారీకి టెస్లా విముఖం

**వాషింగ్టన్, జూన్ 2:** విద్యుత్తు వాహనాల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో కార్ల తయారీకి సుముఖంగా లేదని కేంద్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి వ్యాఖ్యానించారు. కానీ, దేశీయంగా షోరూమ్‌లు ఏర్పాటు చేసే ఆసక్తిగా ఉన్నట్లు వెల్లడించారు. భారత్‌లో విద్యుత్తు కార్ల తయారీని ప్రోత్స హిస్తూ కేంద్ర తీసుకొచ్చిన పథకానికి అవసరమైన మార్గదర్శకాలను ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తెలియజేస్తూ ఈవిషయాన్ని చెప్పారు. టెస్లా కేవలం షోరూమ్‌లు ఏర్పాటుకు మాత్రమే ఆసక్తిగా ఉంది. భారత్‌లో తయారీకి ఇష్టపడటంలేదు. తయారీ దిశగా ఆ సంస్థ నుంచి ఇప్పటి వరకు ఎటువంటి ఆసక్తి వెల్లడికాలేదు. భారత్ విద్యుత్తు కార్ల తయారీ ప్రోత్సా హక స్కీమ్‌లోని భాగస్వాముల సమావేశంలో టెస్లా ప్రతినిధులు తొలి రౌండ్‌కు మాత్రమే హాజరయ్యారు. ఆ తర్వాత జరిగి రెండు, మూడో రౌండ్ చర్చల్లో ఆ సంస్థ ప్రతినిధులు పాల్గొనలేదు అని కుమారస్వామి పేర్కొన్నారు. వాస్తవానికి గతేడాది ఏప్రిల్ లో మస్క్ భారత్‌లో పర్యటించాల్సి ఉండగా, కంపెనీ పనులతో ఆయన పర్యటన రద్దైంది. దీనిలో భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటుపై అమెరికా అధ్యక్షుడు తీవ్ర అసం తృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రపంచంలోని ప్రతి దేశం మమ్మల్ని వాడుకోవడానికి ప్రయత్నిస్తోంది. సుంకాలతో మా నుంచి లబ్ధి పొందాలని చూస్తున్నారు. దీంతో ఎలాన్ మస్క్ తన కార్లను విక్రయిం చడం అసాధ్యంగా మారు తోంది. ఇక భారత ప్రధాని మోడీతో భేటీని నాడు ట్రంప్ గుర్తుచేసుకున్నారు. విద్యుత్ కార్లపై అధిక సుంకాల విష యాన్ని మోడీతో ప్రస్తావించినట్లు తెలిపారు. సుంకాల సమస్యను పరిష్కరించుకోవడంతో పాటు వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం కోసం ఇరుదేశాలు కలిసి పనిచేసేలా నిర్ణ యించినట్లు వెల్లడించారు. ఇక ఐఫోన్ల తయారీ సంస్థ ఆపిల్ కూడా భారత్‌లో కార్యకలా పాలు విస్తరించడానికి ట్రంప్ ఇష్టపడలేదు. భారత్‌లోతయారైన ఫోన్లు అమెరికా విక్రయిం చాలంటే 25శాతం అదనపు సుంకం చెల్లించాల్సిందే అని ఆపిల్‌కు తేల్చి చెప్పారు.

## స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జూన్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు అస్థిరతల మధ్య కదలాడి స్వల్ప నష్టాలతో ముగిసాయి. ఉదయం భారీ నష్టాల్లో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కొంత కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 77.26 పాయింట్లు నష్టపోయి 81,373 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 34.10 పాయింట్లు నష్టపోయి 24,716.60 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా కన్స్యూమర్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు ప్రధానంగా లాభాలను ఆర్జించగా, హీరో మోటోకార్ప్, టెక్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాలను చవిచూశాయి. ప్రభుత్వ బ్యాంకులు, రియాల్టీ రంగాల సూచీలు లాభపడగా, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటి, మెటల్ సూచీలు మాత్రం 0.5శాతం క్షీణించాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD, and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. 12, 13A, 13B & 13C Jadcherla Mandal & Village, Mahabubnagar Dist. RNI No. APTEL/2002/9021, Editor: *Damerla Sai Baba, * responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-11